



# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

సాయిబాబా మృతికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సంతాపం

4

## సుపరిపాలనకు
# రామరాజ్యమే బెంచ్ మార్క్

దేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా అయోధ్య - శ్రీరామచంద్రుణ్ని దర్శించుకున్న సీఎం చంద్రబాబు



సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్..అత్యుత్తమ పాలనకు రాముడి పాలనే కొలమానం..అయోధ్యలో నిర్మించిన రామమందిరం మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఆదివారం అయోధ్య రామాలయంలో శ్రీరాముడుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. భారత్‌లో ఆధ్యాత్మిక కేంద్రంగా అయోధ్య రామాలయం మారింది. యూపీలో సుపరిపాలన అందిస్తున్న యోగీ ఆదిత్యనాథ్ ప్రభుత్వాన్ని ప్రశంసించారు. దేశంలోని ఇతర దేవాలయాలకు అయోధ్య రామాలయం మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు.


2



## అయోధ్యలో సీఎం చంద్రబాబుకు ఘనస్వాగతం

బాలరాముడి దర్శనం కోసం అయోధ్య చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు యూపీ, అయోధ్య దేవాలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. అయోధ్య రామాలయంలో శ్రీరాముడుని దర్శించుకున్న సీఎం చంద్రబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం నిర్మాణ విశేషాలను ఆలయ నిర్వాహకులు సీఎంకు వివరించారు.





# ధన్యవాదాలు మోదీజీ!

2

- లేస్ క్రాఫ్ట్ వర్కర్లకు ప్రధాని ప్రశంసలు
- మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో ప్రసంగం
- స్పందించిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): మన్ కీ బాత్ 129వ ఎపిసోడ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన నరసాపురం లేస్ పరిశ్రమ, లేస్ పనిచేసే మహిళల గురించి ప్రస్తావించారు. తన ప్రసం గంలో నరసాపురం మహిళలు తమ చేతివృత్తి ద్వారా తయారు చేసే లేస్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడం గర్వంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఇది లోకల్ ఫర్ వోకల్ అనే నినాదానికి ఒక చక్కని ఉదాహరణ అని కొనియాడారు. ప్రధాని ప్రశంసలపై సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ ప్రధానమంత్రి మోదీజీ.. నర్సాపురం లేస్ క్రాఫ్ట్‌పై మీ ప్రశంసకు ధన్యవాదాలు. కేంద్రం అందించే సహకారంతో లేసు కళాకారులను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.



## నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ

పశ్చిమ గోదావరి జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఆదివారం గన్నవరం విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గౌరవపూర్వకంగా కలిశారు. రాష్ట్రానికి వచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రితో మర్యాద పూర్వక భేటీలో వివిధ అంశాలను చర్చించారు.



## విద్యే అభివృద్ధికి రాజమార్గం

- దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చేవి విద్య, క్రీడలే
- యువత వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- తీర ప్రాంతానికి ఏమి చేయడానికైనా సిద్ధం
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్ ప్రారంభం

5



## గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ కనెక్టివిటీ

- 120 గ్రామాల్లో డీబీఎన్ స్కీమ్‌లో టవర్లు
- డిజిటల్ ఇండియా లక్ష్యాలే ఉద్దేశం
- కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

5



## రేపటి నుంచే వైకుంఠ ద్వారదర్శనం

- తిరుమలలో భక్తులకు ఏర్పాట్లు
- భద్రత కోసం ఏఐ సాంకేతికత
- కమాండ్ కంట్రోల్‌తో పర్యవేక్షణ

6

## దివ్యాంగులను మోసగించింది జగన్‌రెడ్డే

- పింఛన్లు పెంచుతామని మడమతిప్పారు
- నేడు నీలి మీడియాలో దిగజారుడు రాతలు
- రూ.6 వేలకు పెంచిన ఘనత చంద్రబాబుదే
- 18 నెలల్లోనే రూ.50 వేల కోట్ల ఖర్చు చేశారు
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

4

చైతన్యరథం





# సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్

**దేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా అయోధ్య - శ్రీరామచంద్రణ్ని దర్శించుకున్న సీఎం చంద్రబాబు**


అయోధ్య (చైతన్య రథం): సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్ అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంచి పరిపాలనను రామరాజ్యంతోనే పోల్చుకుంటామన్నారు. ఆదివారం అయోధ్యలో శ్రీరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.

అత్యుత్తమ పాలనకు రాముడి పాలనే కొలమానంగా తీసుకుంటామని అన్నారు. అయోధ్యలో నిర్మించిన రామమందిరం మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఎన్నో వివాదాల అనంతరం ఆలయం నిర్మితమై దేశ ప్రజల కల సాకారమైందన్నారు. భారత్‌లో ఆధ్యాత్మిక కేంద్రంగా అయోధ్య రామాలయం మారిందన్నారు. ఆలయ నిర్మాణంతోపాటు యూపీలో సుపరిపాలన అందిస్తున్న యోగీ ఆదిత్యనాథ్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు.

దేశంలోని ఇతర దేవాలయాలకు అయోధ్య రామాలయం మార్గదర్శకంగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. సాంకేతికంగా ముందుడుగు వేస్తున్న భారత్‌ను ఎవరూ నిలువరించలేరని స్పష్టం చేశారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంలో యూపీ, బీహార్‌లు కూడా కీలక పాత్ర పోషించాలన్నారు. శ్రీ రాముడి దర్శనం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో స్పందించారు. 'శ్రీ రాముడు పాటించిన విలువలు కాలానికి అతీతంగా ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంటాయి. రాముడు పాటించిన విలువలు సుపరిపాలనకు నిరంతరం మార్గదర్శంగా నిలుస్తాయి. అయోధ్యలో శ్రీరామ దర్శనం నాకు నూతన శక్తినిచ్చింది' అని ఎక్స్‌లో చంద్రబాబు పేర్కొన్నారు.

## ధన్యవాదాలు మోదీజీ!

**లేస్ క్రాఫ్ట్‌కు ప్రశంసపట్ల సీఎం చంద్రబాబు**




అమరావతి (చైతన్య రథం): ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకతను ఒనగూరుస్తున్న లేస్ క్రాఫ్ట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తావించటమే కాదు, ప్రశంసించటం పట్ల సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "ప్రధానమంత్రి మోదీజీ, నర్సాపురం లేస్ క్రాఫ్ట్‌పట్ల మీ ప్రశంసకు ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ అనేక కుటుంబాలు మరియు సమాజాలు తరతరాలుగా సంరక్షించబడుతున్న అనేక సాంప్రదాయ కళలకు నిలయం. అలాంటి అందమైన కళారూపం క్రోచెట్ లేస్ తయారీ. ఇది నర్సాపురంలో ఉద్భవించింది. ఈ కళను సంరక్షించడమే కాకుండా, దానిని ప్రపంచానికి తీసుకెళ్లిన మహిళల నైపుణ్యం, అంకితభావాన్ని నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నా. వారి పని మళ్లీ వృద్ధి చెందడం, దానికి నిజంగా అర్హమైన గుర్తింపును పొందడం చూడటం హృదయపూర్వకంగా ఉంది. ప్రభుత్వపరంగా ఈ కళను ఆదరించడమే కాదు, తగిన మద్దతుతో మరింత పురోభివృద్ధికి సహకరిస్తామని, కేంద్రం అందించే సహకారంతో లేసు కళాకారులను బలోపేతం చేస్తాం" అని పేర్కొన్నారు.

## మహాదాత.. రతన్ జీ

**నివాళి అర్పించిన సీఎం చంద్రబాబు**



అమరావతి (చైతన్య రథం): జీవితాన్ని వ్యాపార శ్రేష్ఠత, దాతృత్వానికి అంకితం చేసిన గొప్ప నాయకుడు రతన్ టాటా అని సీఎం చంద్రబాబు నాయుడు స్మరించుకున్నారు. రతన్ జీ జయంతి సందర్భంగా ఆదివారం ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "రతన్ టాటా జయంతి సందర్భంగా హృదయపూర్వకంగా స్మరించుకుంటున్నా. దార్శనిక పారిశ్రామికవేత్తే కాదు, ఆయన కరుణామయ నాయకుడు కూడా. జీవితాన్ని వ్యాపార శ్రేష్ఠత, దాతృత్వానికి అంకితం చేశారు. ఆయన సమగ్రత, వినయం, సమాజంపట్ల నిబద్ధత మనందరికీ స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. రతన్ జీకి నా వినయపూర్వకమైన నివాళి" అని పేర్కొన్నారు.

## మరిన్ని విజయాలు సాధించాలి

**బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ముఖ్యమంత్రి అభినందన**



అమరావతి (చైతన్య రథం): క్రీడావేదికలపై ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు విజయ కేతనాలు ఎగురవేయడం ఆనందంగా ఉందని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "ఆంధ్రప్రదేశ్ బిడ్డలు క్రీడా వేదికలపై మెరుస్తున్నందుకు ఆనందంగా ఉంది. సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు తొలిసారిగా రజతం గెలుచుకోవడం మనందరికీ గర్వకారణం. 2025 మహిళల సింగిల్స్‌లో స్వర్ణం సాధించిన శ్రీమతి సూర్య చరిష్మా తరిణి సాధించిన అసాధారణ విజయం మరింత గొప్పది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఈ అద్భుతమైన కుమార్తెలకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నా. టోర్నమెంట్‌లు అన్నింటిలోనూ వారు విజయాలు సాధించి.. భవిష్యత్‌ను ఉజ్వలం చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నా" అని పేర్కొన్నారు.







## కంభంపాటికి సీఎం చంద్రబాబు పరామర్శ

*విజయవాడ(చైతన్యరథం): ఉంగుటూరు మండలం పెద్ద వుటుపల్లిలో ఇటీవలే మాతృమూర్తిని మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్‌రావును సీఎం చంద్రబాబు పరామర్శించారు. వెంకట నరసమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కంభంపాటి కుటుంబసభ్యులను పరామర్శించారు.*







# బాలరాముడి సేవలో సీఎం చంద్రబాబు

సీఎం చంద్రబాబు ఆదివారం అయోధ్యలో రామాలయంలో శ్రీరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించారు. అంతకుముందు ఆలయ అధికారులకు చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు.





















# అయోధ్యలో సీఎం చంద్రబాబు ఘన స్వాగతం







# నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ






అమరావతి(చైతన్యరథం): కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లా పర్యటన ముగించుకుని గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన కేంద్రమంత్రి నిర్మలా సీతా రామన్‌తో సీఎం చంద్రబాబు ఆదివారం మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. అనంతరం చంద్రబాబు పెద్దఅవుటపల్లిలోని మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్‌రావు నివాసానికి వెళ్లారు.

# బనగానపల్లెలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**- పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**

బనగానపల్లె(చైతన్యరథం): పట్టణంలోని తన క్యాంపు కార్యాల యంలో ఆదివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 91 మందికి దాదాపు రూ. 41 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. గత ఏడాదిన్నర కాలంలో బనగానపల్లె నియోజకవర్గంలో సీఎంఆర్‌ఎఫ్ ద్వారా 484 మంది లబ్ధిదారులకు రూ.3.78 కోట్లు అందజేసినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.3.20 కోట్లు, ఎల్‌వోసీ కింద రూ.58 లక్షలు అందజేసినట్లు తెలిపారు. చెక్కుల పంపిణీ అనంతరం వైద్య సహాయం పొందిన రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, వారి యోగక్షేమాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూటమి పాలనలో క్షేత్రస్థాయిలో అభివృద్ధి – సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. పేదల పాలిట కల్పతరువు.. సీఎం రిలీఫ్ ఫండ్ అని పేర్కొన్నారు. నిరుపేద ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా కల్పిస్తుందని తెలిపారు.



# దివ్యాంగులను మోసగించింది జగన్‌రెడ్డే

- **పింఛన్లు పెంచుతామని మడమతిప్పారు**
- **నేడు నీలి మీడియాలో దిగజారుడు రాతలు**
- **రూ.6 వేలకు పెంచిన ఘనత చంద్రబాబుదే**
- **18 నెలల్లోనే రూ.50 వేల కోట్ల ఖర్చు చేశారు**
- **మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**

అమరావతి (చైతన్యరథం): దివ్యాంగుల పింఛన్లపై నీలి మీడియా దిగజారుడు రాతలు సిగ్గుచేటని దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం 5 లక్షల పింఛన్లు తొలగిం చిందని జగన్ అండ్ కో బ్లూ మీడియా ద్వారా విష ప్రచారం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అర్హులైన ఏ ఒక్కరి



పింఛను తొలగించలేదు. సదరం సర్టిఫికెట్ల పరిశీలన మాత్రమే జరుగుతోందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ పింఛన్లు ఇస్తున్నామని చెప్పారు. దివ్యాంగుల పింఛన్ రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుదే. పింఛన్ల కోసం జగన్ ప్రభుత్వం గత ఐదేళ్లలో రూ.84 వేల కోట్లు ఖర్చు చేస్తే కూటమి ప్రభుత్వం 18 నెలల్లోనే రూ.50 వేల కోట్ల ఖర్చు చేసింది. దివ్యాంగులకు సీఎం చంద్రబాబు 7 వరాలు ప్రక టించడంతో వారంతా రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తూ సంబరాలు జరుపుకుంటున్నారు. అది చూసి ఓర్వలేకనే జగన్ అండ్ కో దివ్యాంగుల పింఛన్లపై విష ప్రచారం చేస్తున్నారు. పింఛన్ల పెంపుపై నాడు మాట తప్పి దివ్యాం గులను సైతం మోసం చేసిన ఘనుడు జగన్‌రెడ్డి. వైసీపీ హయాం లో అర్హులను పక్కనపెట్టి అనర్హులకు ఫేక్ సర్టిఫికెట్లతో పింఛన్లు ఇచ్చి ప్రభుత్వ సొమ్ము దిగ మింగారు. తప్పుడు రాతలు, అసత్య ప్రచారాలతో దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ నీలి మీడియాని ప్రజలు చీత్కరిస్తున్నారని



# సాయిబాబా మృతి తీరని లోటు

## సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, సికింద్రాబాద్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు, దివ్యాంగుల సంస్థ మాజీ చైర్మన్, ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు పిన్నమనేని సాయిబాబా మృతికి సీఎం చంద్రబాబు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఆయన మరణం విచారకరం. దశాబ్దాల తరబడి సాయి బాబా పార్టీకి అంకితభావంతో చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన మృతి పార్టీకి, వ్యక్తిగతంగా నాకు తీరని లోటు. ఎప్పుడు పార్టీ కార్యాల యానికి వెళ్లినా ముందుగా ఎదురొచ్చి స్వాగతం పలికే సాయిబాబా దూరం కావడం బాధాకరం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధిస్తూ... సాయిబాబా కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

## మంత్రి నారా లోకేష్ సంతాపం

టీడీపీ సీనియర్ నేత, ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు పిన్నమనేని సాయిబాబా మృతికి మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడిగా, దివ్యాంగుల సంస్థ చైర్మన్‌గా ఆయన సేవలందించారు. తెలంగాణలో పార్టీ పటిష్టత కోసం విశేష కృషిచేశారు. సాయిబాబా మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్ధిస్తూ సాయిబాబా కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నందమూరి బాలకృష్ణ సంతాపం

ఎన్టీఆర్ వీరాభిమాని, అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు పి.సాయిబాబా మృతికి హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధించారు. తెలుగు దేశం పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ కనెక్టివిటీ సేవలు

- **120 గ్రామాల్లో డీబీఎన్) స్కీమ్ కింద టవర్లు**
- **డిజిటల్ ఇండియాకు లక్ష్యాలే ఉద్దేశం**
- **కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**

గుంటూరు(చైతన్యరథం): రాష్ట్రంలో మొబైల్ కనెక్టివిటీ లేని గ్రామాల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కేంద్ర ప్రభు త్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. పెమ్మసాని క్యాంప్ కార్యాలయంలో ఇండస్ట్ అవర్స్ నిర్వాహకులు ఆదివారం సంప్రదించారు. టవర్స్ ఏర్పాటు తదితర అంశాలపై ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 414 గ్రామాల్లో



మొబైల్ కనెక్టివిటీ లేదన్న విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే దీనిపై అత్యంత ప్రాధాన్యతతో చర్యలు ప్రారంభించినట్లు తెలిపా రు. 120 గ్రామాల్లో ఒక్క మొబైల్ టవర్ కూడా లేని పరిస్థితి ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. డిజిటల్ భారత్ నిధి (డీబీఎన్) స్కీమ్ కింద రూ.120 కోట్ల వ్యయంతో కొత్త మొబైల్ టవర్ల ఏర్పాటు పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ టవర్ల ఏర్పాటును తాను నిరంతరం సమీక్షిస్తున్నానని, డిసెంబర్ 2026 నాటికి పను లు పూర్తిచేయాలనే స్పష్టమైన గడువును నిర్ణయించినట్లు తెలిపా రు. ఇవేకాకుండా మిగిలిన 250కి పైగా గ్రామాల్లో టవర్లు ఉన్న ప్పటికీ ఒక్కటే టవర్ ఉండటం, గ్రామం మొత్తం నెట్‌వర్క్ కవర్ కాకపోవడం, ఒక్క కంపెనీ సేవలకే పరిమితమవడం వంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు. ఈ గ్రామాల్లో కనెక్టివిటీని మరిం త బలోపేతం చేసేందుకు ప్రైవేట్ టెలికాం సంస్థలు, ఇండస్ టవర్స్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ ప్రాంతాల్లో కొత్త టవర్లు ఏర్పాటు చేసి సేవలను విస్తరించేందుకు ముందుకురావాలని వారిని ప్రోత్సహించినట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన మొబైల్ కనెక్టివిటీ అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం, సమన్వయం అందిస్తామని స్పష్టం చేసినట్లు తెలిపారు. డిజిటల్ ఇండియా లక్ష్యాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

# ఏఐ కళ్ళజోళ్లతో దృష్టి లోపం నివారణ

***దాతల ఉదారత ప్రశంసనీయం : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి***

ఆత్మకూరు(చైతన్యరథం): చేజర్ల మండలం మాముదూరు గ్రామంలోని అబ్బూరి మహాలక్ష్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీచార్జ్ సెంటర్, అచల గ్రూప్ సంయుక్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కళ్ళజోళ్ల పంపిణీ కార్య క్రమం జరిగింది. పుట్టుకతోనే 80 శాతం నుంచి 100 శాతం దృష్టిలోపం ఉన్న వారికి వీటిని అందజేశారు. ముఖ్యఅతిథిగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొని



ప్రసంగించారు. 30 వేల రూపాయల విలువైన ఏఐ కళ్ళజోళ్లు తొలివిడతగా నెల్లూరు జిల్లాలోని మాముదూరు గ్రామంలో 220 మందికి అందజేయడం గొప్ప విషయమని ప్రశంసించారు. అంధత్వం కలిగిన వారికి ఎలాంటి సహాయకులు లేకుండా నేరుగా వారి పనులు చేసుకోవ డానికి ఏఐ గ్లాసులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లను అందజేశారు. కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ బొల్లినేని కృష్ణయ్య మాట్లాడుతూ మహాభారతంలో దృతరాష్ట్రుడు శ్రీకృష్ణుని విశ్వ రూపం చూడాలని శ్రీకృష్ణుని కోరి శ్రీకృష్ణుని విశ్వరూపం చూడడం జరిగిందని తెలిపారు. నేడు అంధులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కళ్ళజోళ్లు అందజేయడం వారు ప్రకృతిని వీక్షించే విధంగా చేయడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమం చాలా తృప్తిని ఇచ్చిందని తెలిపారు. అచల గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ రవితేజ ఏఐ కళ్ళజోళ్ళ పనితీరును నాలుగు విధాలుగా వివరించారు. వస్తువులను గుర్తిం చడం, ముఖాలను గుర్తించడం, చదవడానికి సహాయకారిగా ఉండడం, సురక్షిత ప్రయాణానికి సహాయపడే విధంగా ఏఐ గ్లాసులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, ఐసీడీఎస్ పీడీ హేమ సుజన్, బొల్లినేని కృష్ణయ్య సోదరులు భాస్కరరావు, శ్రీనివాసులు, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ సంస్థ నుంచి వెంకటరావు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ జిల్లా సెక్రెటరీ కోటేశ్వరరావు, విజువల్లీ ఛాలెంజెడ్ అసోసియేషన్ ప్రతినిధి, బొల్లినేని ఆసుపత్రి, అచలా గ్రూపు సిబ్బంది పాల్గొన్నారు.

**సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన**

విరువూరు – చేజర్ల రోడ్డు నుంచి నడిగడ్డ అగ్రహారం వరకు సుమారు 60 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పావని, బొల్లినేని కృష్ణయ్య పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లాను పేదరికం లేని జిల్లాగా తీర్చిదిద్దాలి

***పారిశ్రామివేత్తలకు ఎంపీ కేశినేని పిలుపు - అమరావతి విశిష్టసేవ పురస్కారాల ప్రదానం***

విజయవాడ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లాను పేదరికం లేని జిల్లా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు జిల్లాలోని ప్రము ఖులు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోందని.. ప్రతిఒక్కరూ ఒక బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో చాం బర్ ఆఫ్ రియల్టర్స్ అండ్ బిల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఆదివారం అమరావతి విశిష్ట సేవా పురస్కారాలు కార్యక్ర మం జరిగింది. ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొని పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా కేశినేని మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పీ 4 విధానం తీసుకొచ్చి పేదరికం లేని సమాజం నిర్మించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో పీ4 కార్య క్రమం కింద పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. వందమంది మార్గదర్శకులు 1000 కుటుంబాలకు ఆదర్శంగా నిలబడటంతో పాటు వారిని దత్తత తీసుకుని వారి కుటుంబ అభి వృద్ధికి కృషి



చేయాల్సిన అవసరం ఉందన్నారు.. డ్వాక్రా సంఘా లలోని మహిళలను కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్ఐఆర్‌డీలో స్వయం ఉపాధి రంగంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇప్పిస్తున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడు తూ 1995 వ సంవత్సరంలో చంద్రబాబు సీఎం అయిన వెంటనే శ్రమదానం జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించి సమాజాభివృ ద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఒక నాయకుని పిలుపు సమాజాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అత్తులూరి నాగమల్లేశ్వరరావు అధ్యక్షుడు సారేపల్లి శరత్, మాజీ మేయర్ జంధ్యాల శంకర్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బొప్పన భవ కుమా ర్, త్రిశూల్ బసవేశ్వరరావు, సంకె విశ్వనాథ్, ఎంసీదాస్, యాంకర్ ఉదయభాను, ఎలక్ట్రానిక్స్ రామకృష్ణ, జీవి రామారావు, సినీనటుడు ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

**షట్లర్ సుహాస్ కందేపికి అభినందన**


బీహర్‌లో ఈ నెల 13 నుంచి 16 వరకు జరిగిన యునక్స్ సన్‌రైస్ 37వ సబ్ జూనియర్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2025లో అండర్ – 13 విభాగంలో ఆంధ్రప్రదేశ్ తరపున డబుల్స్ ఆడి కాంస్య పతకం సాధించిన కానూరుకు చెందిన సుహాస్ కందేపిని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అభినందించారు. గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం సుహాస్ కందేపి, తండ్రి ప్రవీణ్ కందేపితో పాటు ఎంపీ కేశినేని శివనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. సుహాస్ ఆసక్తిని ప్రోత్సహించిన తండ్రి ప్రవీణ్‌ను అభినందించారు. సుహాస్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చదువుకుంటూ జేబీఎస్ బాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతు న్నట్లు ఎంపీ వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్ పాల్గొన్నారు.



# ప్రపంచంలో విద్యే అభివృద్ధికి రాజమార్గం

- **దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చేవి విద్య, క్రీడలే**
- **యువత వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**
- **తీర ప్రాంతానికి ఏమి చేయడానికైనా సిద్ధం**
- **కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**
- **కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్ ప్రారంభం**

నరసాపురం(చైతన్యరథం): నరసాపురం మండలం పెదమైన వాని లంక గ్రామంలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో యూనియన్ బ్యాంకు వారి సహకారంతో రూ.18 లక్షలు విలువచేసే కంప్యూటర్లు, సైన్సు ల్యాబ్‌లను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విద్యార్థులకు అంకితం చేశారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రితో పాటు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పి.వి.యన్.మాధవ్, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, తణుకు ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థిని, విద్యార్థు లతో మమేకమై వారితో కొద్దిసేపు నిర్మలా సీతారామన్ ముచ్చ టించారు. కొన్ని ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టారు. డిజిటల్ క్లాసులు ద్వారా ప్రపంచలో జరుగుచున్నవాటిని, ఉన్నత విద్యా ప్రమాణాలు చక్కగా తెలుసుకోవచ్చునని, ప్రతి విద్యార్థి హాజరు అయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించా రు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తీరప్రాంత యువత ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలు అందించా లని అన్నారు. తీర ప్రాంతానికి ఏమి కావాలన్నా చేయటానికి సిద్ధంగా ఉన్నామని, అభివృద్ధి, సంక్షేమం తాము చూసుకుంటా మని తెలిపారు. చదువుతోపాటు క్రీడలపైన ప్రత్యేక దృష్టి పెట్టాల ని, ప్రపంచ స్థాయిలో మన భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చేది విద్య, క్రీడలు.. విద్యార్థులు మంచి ఆలోచనలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసి రాజు, డీఎస్పీ జి.శ్రీవేద, యూనియన్ బ్యాంకు యంచి ఆశీస్ పాండే, ఎస్ఎల్‌బీసీ సి.వి.యన్.భాస్కర్, రీజనల్ హెడ్ మన్యం, ఏజీఎం శ్రీనివాసు, ఎల్‌డీఎం ఏ.నాగేంద్రప్రసాదు, జిల్లా విద్యాశాఖ అధికా రి ఇ.నారాయణ, నరసాపురం టీడీపీ ఇన్‌చార్జి పొత్తూరి రామ రాజు, జిల్లా బీజేపీ అధ్యక్షుడు అయినంపూడి శ్రీదేవి, కేంద్రమంత్రి ప్రతినిధి పేరాల మోహన్, బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచి కొల్లాటి కనకదుర్గ, హెచ్‌ఎం యం.డి.ఇబ్రహీం, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సి.హెచ్ నరసిం హస్వామి, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# వైకుంఠ ద్వారదర్శనం దివ్య అనుభూతిగా మార్చాలి

- భక్తుల భద్రతకు ఏఐ సాంకేతికత వినియోగం
- ఉద్యోగులు, పోలీసులకు అదనపు ఈవో దిశా నిర్దేశం



తిరుమల(చైతన్యరథం): తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తులకు స్వామి వారి దర్శనాన్ని దివ్య అనుభూతిగా మార్చేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమల ఆస్థాన మండపంలో ఆదివారం సాయంత్రం ఆయన వైకుంఠ ద్వార దర్శనాలకు డిప్యూటేషన్ విధులకు విచ్చే సిన టీటీడీ ఉద్యోగులు, పోలీసులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి వైకుంఠ ద్వార దర్శ నాలకు టోకెన్ల కేటాయింపులో విధానాత్మక మార్పులు తీసుకొ చ్చినట్లు చెప్పారు. వైకుంఠ ద్వార దర్శన విధులకు వచ్చిన సిబ్బంది వ్యవస్థను పూర్తిగా అర్థం చేసుకుని సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. భక్తుల భద్రత, రద్దీ నిర్వహణకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక ఏఐ సాంకేతికత వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఈ సాంకేతికత ద్వార భక్తులు, వాహనాల రద్దీపై ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. టీటీడీ, పోలీస్, విజిలెన్స్ విభాగాల నుంచి ఐటీ నిపుణులు సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు భక్తుల సమాచారాన్ని అప్‌డేట్ చేస్తూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1లోని ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రదర్శించాలని చెప్పారు. భవిష్యత్తులో తిరుమలకు వచ్చే భక్తుల కోసం సమస్య రహిత వ్యవస్థను నిర్మించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీ ఎస్వో మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, డీఎఫ్‌వో ఫణికుమార్ నాయుడు, ఇతర టీటీడీ ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నరసాపురం లేస్ వర్కర్లకు మోదీ ప్రశంసలు

**- లోకల్ ఫర్ వోకల్ నినాదానికి నిదర్శనం**
**- అంతర్జాతీయ స్థాయి గుర్తింపుపై హర్షం**
**- మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో ప్రసంగం**

నరసాపురం(చైతన్యరథం): మన్ కీ బాత్ 129వ ఎపిసోడ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన నరసాపురం లేస్ పరిశ్రమ, లేస్ పనిచేసే మహిళల గురించి ప్రస్తావించారు. తన ప్రసంగంలో నరసాపురం మహిళలు తమ చేతివృత్తి ద్వారా తయారు చేసే లేస్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడం గర్వంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఇది లోకల్ ఫర్ వోకల్ అనే నినాదానికి ఒక చక్కని ఉదాహరణ అని కొనియాడారు. 250 గ్రామాలలో లక్షలాది మంది గ్రామీణ మహిళలు ఈ కళ ద్వారా స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగడంపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. మహిళలు ఇలాంటి పురాతన కళలను కాపాడుకుంటూ వృత్తిలో రాణించడం దేశానికి గర్వకారణమని చెప్పారు. ఇక్కడ తయారైన 500 రకాల క్రోచెట్ లేస్ ఉత్పత్తులు విదేశాలకు కూడా ఎగుమతి అవుతున్నాయని, ఇది భారతీయ సంస్కృతి, నైపుణ్యాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళుతోందని ప్రశంసించారు. నరసాపురం లేస్ పరిశ్రమకు ఇటీవల జీఐ ట్యాగ్ (Geographical Indication) కూడా లభించిన నేపథ్యంలో ప్రధాని ప్రసంగంలో నరసాపురం లేస్ మహిళల కోసం ప్రస్తావించడం స్థానికలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. నరసాపురం లేస్ పరిశ్రమ అభివృద్ధికి గత సంవత్సర కాలంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఎంతో కృషి చేశారు.

# అలిపిరిలో ప్రాథమిక చికిత్స కేంద్రం

**ప్రారంభించిన టీటీడీ చైర్మన్ నాయుడు**

తిరుమల(చైతన్యరథం): అలిపిరి మెట్ల మార్గంలో భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకుని తిరుమల నుంచి తిరుపతికి వెళ్లే దిగువ ఘాట్ రోడ్డులోని ఏడో మైలు వద్ద ఏర్పాటు చేసిన ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరిలతో కలిసి ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో భక్తులు ఈ కేంద్రం వద్ద వైద్య సేవలను వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే శ్రీవారి మెట్టు మార్గంలో కూడా ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ తిరుమలలో వైద్య సౌకర్యాలను విస్తృతం చేయడంలో భాగంగా అలిపిరి నడకమార్గంలో ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ప్రాథమిక చికిత్స కేంద్రం భక్తులకు చాలా సౌకర్యవంతంగా ఉం టుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, టీటీడీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ బి.కుసుమకుమా రి, సీనియర్ మెడకల్ ఆఫీసర్ ఎస్.కుసుమకుమారి, వీజీవో రామ్‌కుమార్, అశ్వనీ ఆసుపత్రి మెడికల్ సూపరింటెం డెంట్ వెంకటసుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మంత్రి స్వామి పరామర్శ

మద్రిపూడి(చైతన్యరథం): రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన టీడీపీ కార్యకర్తల మృతదేహాలకు నివాళులు అర్పించి వారి కుటుం బసభ్యులను ఆదివారం మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి పరామర్శించారు. మద్రిపూడి మండలం తంగెళ్లకు చెందిన టీడీపీ కార్యకర్తలు జడ డేవిడ్, మాతంగి రాకేష్‌లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మంత్రి నేడు తంగేళ్ళ వెళ్లి మృత దేహాలకు నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. జడ డేవిడ్, మాతంగి రాజేష్‌ల మృతి బాధాకరమని వారి కుటుం బాలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మద్రిపూడి మండలం గుండ్ల సముద్రంలో మరో కార్యకర్త గుళ్ల నాగార్జున మృతదేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను మంత్రి పరామర్శించారు.

# గిరిజనుల అభివృద్ధికి చంద్రబాబు కృషి

**- ఐటీడీఏలకు నిధులు విడుదల అభినందనీయం**
**- ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు నరహరి**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో గిరిజనులపై ముఖ్యమం త్రి చంద్రబాబు ప్రభుత్వంలో చిత్తశుద్ధి మరోసారి రుజువైందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి నరహరి వరప్ర సాద్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీడీఏలకు రూ.13.70 కోట్లు నిధులు విడుదల చేయడం ద్వారా చంద్రబాబు ప్రభుత్వం గిరిజన అభివృద్ధిని కేవలం మాటల్లో కాకుండా కార్యాచరణలో చేసి చూపుతోందని ప్రశంసించారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, జీవనోపాధి, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో ఈ నిధులు కీలక మార్పులకు దారితీస్తాయని స్పష్టం చేశారు. 2014-19 మధ్య తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా లోకేష్ సేవలను ప్రత్యేకంగా గుర్తు చేశారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివ ృద్ధి, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, పారిశు ద్ధ్యం వంటి అంశా లకు ప్రాధాన్యతనిచ్చి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత లోకేష్‌కే దక్కుతుందన్నారు. పంచాయతీలను పరిపాలనా పరంగా బలోపేతం చేయడం, గ్రామ స్థాయి పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం ద్వారా లోకేష్ యువ నాయకుడిగా తనదైన ముద్ర వేశారని ప్రశంసించారు. అప్పటి అభివృద్ధి నమూ నా నేడు మళ్ళీ గిరిజన అభివృద్ధికి ఉపయుక్తమవుతుంది. లోకేష్ యువ నాయకత్వంతో ముందుచూపుతో నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్న తీరును అభినందించారు. అదే సమయంలో గత జగన్‌రెడ్డి పాలనలో గిరిజనులకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్ర ప్రజలు మరచిపోలేరని తీవ్ర విమర్శలు గుప్పించారు. గిరిజన సంక్షేమ పథకాలను రద్దు చేయడం, నిధు లను తగ్గించడం, ఐటిడిఏ వ్యవస్థను నిర్వీర్యం చేయడం ద్వారా వైసీపీ ప్రభుత్వం గిరిజనులను తీవ్రంగా నష్టపరిచిందని మండిప డ్డారు. దీంతో గిరిజన సంక్షేమ అభివ ృద్ధి 20 సంవత్సరాలు వెనక్కు వెళ్లిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాడి తప్పిన గిరిజన అభివృద్ధిని తిరిగి గాడిలో పెడుతున్న లోకేష్‌ను ప్రశంసించారు.

# మంగళగిరి ప్రీమియర్ లీగ్‌లో జోష్

**డీడీ వారియర్స్ జట్టు విజయం - సత్తా చాటుతున్న క్రీడాకారులు**






మంగళగిరి (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ -4 పోటీలు క్రీడాకారుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న ఈ పోటీల్లో క్రీడాకారులు తమ సత్తా చాటుతున్నారు. 8వ రోజు డీడీ వారి యర్స్ వర్సెస్ రైజింగ్ టైటాన్స్ టీమ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో డీడీ వారియర్స్ జట్టు విజయం సాధించింది. లెవెన్ వోల్వ్స్ వర్సెస్ ఎల్లో వారియర్స్ జట్టుల మధ్య జరిగిన మ్యాచ్ లో లెవెన్ వోల్వ్స్ జట్టు గెలుపొందింది. విక్కీ లెవెన్ వర్సెస్ స్పెన్సర్స్ లెవెన్ బుల్లెట్స్ జట్టుల మధ్య జరిగిన మ్యాచ్‌లో విక్కీ లెవెన్ జట్టు, టీమ్ ఎస్టీటీ వర్సెస్ ట్రూ ఫ్రెండ్స్ టీమ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో టీమ్ ఎస్టీటీ జట్టు, కాలనీ కుర్రోళ్లు వర్సెస్ అరవపల్లి శ్రీనివా సరావు యూత్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కాలనీ కుర్రోళ్లు జట్టు విజయం సాధించాయి. ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడుకి మాన్ అఫ్ ది మ్యాచ్ ట్రోఫీ, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సహకా రంతో 3 వేల నగదు బహుమతిని కూటమి నాయకులు అందజే శారు. ఈవెంట్ స్పాన్సర్లుగా సాయి పావని కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి దేవ్, తాడేపల్లి మెడ్ స్టార్ హాస్పటల్స్, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరిం చనున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందిస్తున్నారు. ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ.3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ.2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ.లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో అందించనున్నారు. అలాగే ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.3 వేలు జవ్వాది కిరణ్ చందు, ప్రతి మ్యాచ్ టాస్ విన్నర్‌కు సిల్వర్ కాయిన్, అలాగే ఫైనల్ మ్యాచ్ టాస్ విన్నర్‌కు గోల్డ్ కాయిన్ రేవతి జ్యూయలరీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద ఎలక్ట్రానిక్ బైక్ వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు ఎలక్ట్రికల్ బై సైకిల్ కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు బై సైకిల్ గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలతో పాటు బైసైకిల్ తాడిబోయిన మహేష్, వికెట్ కీఫర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు బై సైకిల్ షేక్ ఇంతియాజ్‌లు అందించ నున్నారు. మ్యాచ్‌లో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్ట్స్, ట్రాక్స్ అందజేస్తున్నారు.







# యారాడ బీచ్‌లో వస్సివా ఇండస్ట్రియల్ ఫ్యామిలీస్ పిక్నిక్

విశాఖపట్టణం): యారాడ బీచ్‌లో వస్సివా ఇండస్ట్రియల్ ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పిక్నిక్ కార్యక్రమంలో వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి దిశగా సాగుతోందని అన్నారు. ఇందులో భాగంగానే విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు రావడం, రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెరుగుతున్నాయనడానికి నిదర్శనమని పేర్కొన్నారు.

వీఎంఆర్డీఏ పరిధిలో విశాఖ మహానగరం వేగంగా అభివృద్ధి చెందుతోందని, మాస్టర్ ప్లాన్ రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధితో పాటు విశాఖను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఇటీవల ప్రారంభించిన అత్యంత ఆకర్షణీయమైన గ్లాస్ బ్రిడ్జ్ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోందని చెప్పారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి వినూత్న పర్యాటక ప్రాజెక్టులను మరిన్ని చేపట్టి, విశాఖ నగరాన్ని దేశంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. యారాడ బీచ్ వంటి ప్రకృతి సౌందర్యంతో నిండిన ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి, పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు వీఎంఆర్డీఏ కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వస్సివా ఇండస్ట్రియల్ ఫ్యామిలీస్ సభ్యులు, నిర్వాహకులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# అరసవల్లిలో అంగరంగవైభవంగా రథసప్తమి

### అధికారులకు కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు ఆదేశం

శ్రీకాకుళం, (చైతన్యరథం): అరసవల్లిలోని ప్రసిద్ధ సూర్యదేవాలయంలో జనవరి 25న చేపట్ట నున్న రథసప్తమి ఉత్స వాన్ని వైభవంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి కింజ రాపు రామ్మోహన్ నాయుడు ఆదేశించారు. ఈ మేరకు తన క్యాంపు కార్యాలయంలో రథ సప్తమి ఏర్పాట్లపై ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే నెల 25న రథసప్తమిని పురస్కరించుకుని వారం రోజుల ముందునుంచే ఈ ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు. 19 నుంచి ఉత్సవాలు ప్రారంభించాలన్నారు. చివరి మూడు రోజులు.. 23, 24, 25 తేదీలు మరింత అట్టహాసంగా జరగాలని ఆదేశించారు. ఉత్సవాల్లో విశేష ఆధ్యాత్మిక కార్యక్ర మాలతో పాటు క్రీడా, సాంస్క ృతిక, వినోద కార్యక్రమాలను భాగస్వామ్యం చేయాలని కోరారు. దేశంలో వివిధ ప్రాంతాల ప్రముఖులకు ఆహ్వానా లను పంపాలని సూచించారు.


### ప్రముఖ ఇస్లామిక్ పండితుడు

# అబ్దుల్ వహాబ్ మృతి

### సంతాపం వ్యక్తం చేసిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్

అమరావతి, (చైతన్యరథం): ప్రముఖ ఇస్లాం పండితుడు, జామియా నూర్–ఉల్–హుదా , నెల్లూరుకు చెందిన హాజరత్ ముఫ్తి అబ్దుల్ వహాబ్ సాహెబ్ ఆదివారం మృతి చెందారు. అబ్దుల్ వహాబ్ సాహెబ్ మృతి ఇస్లామియా సమాజానికి తీరని లోటు అని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇస్లాం మత, విద్యారంగ సేవలలో విశిష్టమైన సేవలు అందించి, సమాజాభివృద్ధిలో ఉన్నత విలువలతో కూడిన బోధనలతో హజరత్ అబ్దుల్ వహాబ్ పండితునిగా విశిష్టమైన సేవలను అందించారని మంత్రి ఫరూక్ కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమందిని క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన శిష్యరికాన్ని తయారుచేసిన అబ్దుల్ వహాబ్ మృతి ముస్లిం సమాజానికి తీరని లోటు అని పేర్కొన్నారు. హజరత్ అబ్దుల్ వహాబ్ సాహెబ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ.. స్వర్గంలో ఉన్నత స్థానం ప్రసాదించాలని అల్లాను ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.






# టీడీపీ ఉత్తమ కార్యకర్త ప్రశంస పత్రాల పంపిణీ

### పాల్గొన్న రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవల చైర్మన్ సీతంరాజు సుధాకర్

విశాఖపట్టణం, (చైతన్యరథం): విశాఖ దక్షిణ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంచార్జీలకు పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించిన " సుపరిపాలనలో తొలి అడుగు " కార్యక్రమంలో అత్యుత్తమంగా పనిచేసిన కార్యకర్తలను పార్టీ ప్రత్యేకంగా గుర్తించి " ఉత్తమ కార్యకర్త " ప్రశంస పత్రాలను అందజేసింది. ఈ కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవల చైర్మన్ సీతంరాజు సుధాకర్ చేతుల మీదుగా కార్యకర్తలు ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్లు,వార్డ్ ప్రెసిడెంట్లు,క్లస్టర్ ఇంచార్జ్లు,యూనిట్ ఇంచార్జిలు,బూత్ ఇంచార్జ్లు,తెలుగుదేశం సీనియర్ నాయకలు,కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.



# డీజీ లక్ష్మి కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పూసపాటి

విజయనగరం, (చైతన్యరథం): విజయనగరం పట్టణం 30వ డివిజన్ (ధర్మపురి)లో ఏర్పాటు చేసిన " డీజీ లక్ష్మి కామన్ సర్వీస్ సెంటర్" ను ఆదివారం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెప్మా ద్వారా అమలు చేస్తున్న డీజీ లక్ష్మి పథకం పట్టణ పేద మహిళలకు డిజిటల్ నైపుణ్యంలో శిక్షణ ఇచ్చి, స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రూపొందించబడిందన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు ఆదాయం పొందుతూ ఆర్థిక స్వావలంబన సాధిస్తారని ఆశిస్తున్నట్లు ఆమె అన్నారు.



# గిరి ప్రదక్షిణకు పకడ్బందీ ఏర్పాట్లు

## దేదీప్యమానంగా సిద్ధమైన ద్వారకా తిరుమల క్షేత్రం

ద్వారకా తిరుమల, (చైతన్యరథం): శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ద్వారకాతిరుమల క్షేత్రంలో 29న గిరి ప్రదక్షిణ మహోత్సవాన్ని దేవస్థానం కనుల పండువగా నిర్వహించనుంది. స్వామి భక్తులు, మాలధారులు, కోలాటం, భజన బృందాలతో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.


### భక్తులకు సౌకర్యాలు

భక్తులు, మాలధారులకు విశ్రాంత సదుపాయంతో పాటు పాలు, తేనీరు, పండ్లు, మంచినీరు అందుబాటులో ఉంచనున్నారు. నడవలేక ఇబ్బంది పడితే వారిని తీసుకెళ్లేందుకు ఉచిత బస్సు, అంబులెన్స్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రదక్షిణ అనంతరం భక్తులకు ఉచిత దర్శనం కల్పిస్తామని అధికారులు తెలిపారు.

గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులకు ప్రకృతి అందాలు కనువిందు చేయనున్నాయి. పచ్చని చెట్లతో ఆహ్లాదంగా మారిన పర్వత ఆకృతి ఆకట్టుకోనుంది. శేషాచలం పర్వతం చుట్టూ సుమారు ఆరు కిలోమీటర్లు ప్రదక్షిణ చేస్తారు. భక్తులు నడిచే తారు రోడ్డు మినహా మట్టి మార్గాన్ని అధికారులు చదును చేసి అభివృద్ధి చేస్తున్నారు. భక్తుల కాళ్లకు రాళ్లు గుచ్చుకోకుండా వట్టిగడ్డి పరుస్తున్నారు. ఈవో ఎన్వీఎస్ఎన్ మూర్తి, ఈఈ భాస్కర్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

### మెట్లపై హారతి

సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఆలయ మెట్లపై హారతి వెలిగించి గిరి ప్రదక్షిణ ప్రారంభిస్తారు. ఆలయం నుంచి బయలుదేరి ఆర్టీసీ బస్టాండ్, దొరసానిపాడు, పూజారికుంట చెరువు, రాళ్లకుంట, లింగాయచెరువు మీదుగా తిరిగి శ్రీవారి మెట్ల వద్దకు చేరుకుంటారు. రాత్రి 6.30 నుంచి 9 గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం కల్పించనున్నారు. గిరి ప్రదక్షిణకు ముందు శ్రీవారి ప్రచార రథాన్ని భక్తుల దర్శనార్థం ఉంచుతామని ఈవో తెలిపారు. గజలక్ష్మి (ఏనుగు), అశ్వాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు.





# అందరికీ అండగా టీడీపీ

## ఎమ్మెల్యే మద్దిపాటి

గోపాలపురం, (చైతన్యరథం): ద్వారక తిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముస్లిం నూర్ భాషా/దూదేకుల బీసీ సంక్షేమ సంఘం వారి రాష్ట్ర కార్యవర్గ సమావేశం, ఏలూరు జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యుడు మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నూర్ భాషా ఫెడరేషన్ చైర్మన్ నాగుల్ మీరాగారు, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరా సాహెబ్, రాష్ట్ర ముస్లిం నాయకులు మతపెద్దలు పాల్గొన్నారు.



## పొందూరు ఖాదీ అభివృద్ధికి కృషి

పొందూరు, చైతన్యరథం): ప్రపంచ ప్రఖ్యాత పొందూరు ఖాదీకి, పొందూరులోని ఆంధ్ర సన్న ఖాదీ కార్మికాభివృద్ధి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు హామీ ఇచ్చారు. పొందూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు అనకాపల్లి చినరంగ ఆధ్వర్యంలో ఏఎఫ్‌కేకే సంఘం ప్రతినిధులు శ్రీకాకుళం క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. పొందూరు ఖాదీకి భౌగోళిక గుర్తింపు తెచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఖాదీకి భౌగోళిక గుర్తింపునకు ఎమ్మెల్యే కూన రవికుమార్ సహకారంతో సాధించినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఖాదీ అభివృద్ధికి గ్రాంట్లు, రుణాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. సంఘ భవనం నిర్మించి 75 ఏళ్లు పూర్తయిందని, శిథిలావస్థకు చేరుకుందని నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గుంటుకు కామేశ్వరప్రసాద్, దండా వెంకటరమణ కోరారు. కార్మికులకు ఉచితంగా పరికరాలు అందించాలని కోరారు.

# అందాలొలికే ఆంధ్రా కాశ్మీర్

చింతపల్లి, (చైతన్యరథం): ఆంధ్ర కశ్మీర్ లంబసింగికి సమీపంలోని కృష్ణాపురం వనాల మధ్యలో అటవీ శాఖ అతిథుల కోసం నిర్మించిన వనవిహారి సందర్శకులను అమితంగా ఆకట్టుకుంటున్నది. కూటమి ప్రభుత్వం వనవిహారిలో సందర్శకులకు అదనపు సదుపాయాలు అందుబాటులోకి తీసుకువచ్చింది. దీంతో పర్యాటకులు వన విహారిలో బస చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఆంధ్ర కశ్మీర్ లంబసింగికి ఐదేళ్లుగా పర్యాటకుల తాకిడి విపరీతంగా పెరిగింది. పర్యాటక సీజన్‌లో లంబసింగిని లక్షల సంఖ్యలో పర్యాటకులు సందర్శిస్తున్నారు. ఇక్కడకు వచ్చిన పర్యాటకులు ప్రకృతి ఒడిలో సేదదీరేందుకు ఎకో టూరిజం ప్రాజెక్టు వన విహారిని అటవీ శాఖ అధికారులు గత ఏడాది అందుబాటులోకి తీసుకొచ్చారు. లంబసింగికి ఆరు కిలోమీటర్ల దూరంలో చింతపల్లి– నర్సీపట్నం ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న పైన్ తోటల్లో ఈ ప్రాజెక్టు నిర్మించారు. కృష్ణాపురం పైన్ తోటలు పర్యాటకులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ మార్గంలో ప్రయాణించే సందర్శకులు తోటల వద్ద ఆగి ఫొటోలు తీసుకొని, కొంత సమయ విశ్రాంతి తీసుకుని వెళుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన అటవీ శాఖ ఉన్నతాధికారులు కృష్ణాపురం పైన్ తోటల వద్ద ఎకో టూరిజం ప్రాజెక్టు వన విహారిని అందుబాటులోకి తీసుకొచ్చారు. గత ఏడాది రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన రూ.25 లక్షలతో సహజ సిద్ధంగా ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు అనువుగా వన విహారిని రూపొందించారు.



# తిరుమలలో యాదవులకు సముచిత స్థానం

## సీఎం చంద్రబాబుకు యాదవ ప్రముఖుల కృతజ్ఞతలు

పుట్టపర్తి, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా, ఆర్థికంగా యాదవ కుటుంబాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర యాదవ సంక్షేమఅభివృద్ధి సంస్థ చైర్మన్ జి. నరసింహ యాదవ్ కొనియాడారు. తిరుమల శ్రీవారి ఆలయంలో స్వామివారి తలుపులు తెరిచే ప్రధాన సన్నిధి గొల్లతోపాటు మరో ఇద్దరిని సన్నిధి గొల్లలుగా నియమించేలా టీటీడీ బోర్డులో తీర్మానం చేయించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందని తెలిపారు. యాదవ కులానికి చెందిన శరభయ్య యాదవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరినట్లు నరసింహ యాదవ్ వెల్లడించారు. ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి సాయి ఆరామంలో జరిగిన అఖిల భారత యాదవ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా మీడియాతో మాట్లాడారు. రాజధాని ప్రాంతంలో యాదవ భవనం నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. విశాఖపట్నంలో యాదవ భవన నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే 50 సెంట్ల స్థలాన్ని కేటాయించిందని పేర్కొన్నారు. త్వరలో యాదవ కుటుంబాల కోసం పలు సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. యాదవ విద్యార్థులకు విద్యా అవకాశాలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు లాకా వెంకటరావు యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో దాదాపు 25 శాతం ఉన్న యాదవులకు రాజకీయంగా తగిన ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన యాదవులకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి మాట్లాడుతూ, ఈ సమావేశం ఏ రాజకీయ పార్టీలకు సంబంధించినది కాదని, యాదవ కులం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎదగాలనే లక్ష్యంతో నిర్వహించామని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి మండలం నుంచి యాదవులు పోటీ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జాతీయ కార్యదర్శి రాజశేఖర్ యాదవ్, సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, పలువురు యాదవ సంఘ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్గదర్శకులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ

## కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

కావలి, (చైతన్యరథం): టీడీపీ కార్యాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు సన్మాన కార్యక్రమం జరిగింది. ఉత్తమ కార్యకర్తలకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రశంసా పత్రాలు అందజేశారు. భవిష్యత్ మార్గదర్శక నాయకులుగా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు నిలుస్తారని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆవేశానికి తావు ఇవ్వకుండా ఆలోచించి ముందుకు వెళ్తున్న నాయకుడు లోకేష్ అని ప్రశంసించారు. ఎన్నికల్లో 164 సీట్లు సాధించడంలో లోకేష్ బాబు వ్యూహాత్మక ఆలోచన కీలకంగా పనిచేసిందన్నారు. ఎన్నికల్లో ఐటీడీపీ విభాగాన్ని సమర్థంగా వినియోగించుకున్న కార్యకర్తల సేవలను పార్టీ అధిష్టానం గుర్తించిందన్నారు. కావలిలోని 12 క్లస్టర్లలో కష్టపడి పనిచేసిన 134 మందికి గుర్తింపు లభించిందని, వారికి ప్రశంసా పత్రాలు అందజేశామని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వెల్లడించారు.



# మూడు నెలల్లో కేబీఎన్ కాలేజీలో స్కిల్ సెంటర్

## కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం (కోసా) ఆత్మీయ సమావేశంలో ఎంపీ చిన్ని వెల్లడి



విజయవాడ, డిసెంబరు 28: దేశ విదేశాల్లో వేలాదిగా స్థిరపడిన కెబిఎన్ కాలేజీ పూర్వవిద్యార్థులందరూ కాలేజీ అభివృద్ధితో పాటు నగర అభివృద్ధికి సహకరించాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. కేబీఎన్ కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం (కోసా) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ కి కాలేజీ కమిటీ సభ్యులతో పాటు కెబిఎన్ కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం (కోసా) సభ్యులు ఘనస్వాగతం పలికారు. పలు రంగాల్లో స్థిరపడిన కెబిఎన్ పూర్వ విద్యార్థులైన మాజీ డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్, సి ఛానెల్ సీఈఓ రమేష్ బాబు, నటులు సుహాస్, సైకాలజిస్ట్ డాక్టర్ ఆర్.కె. అయోధ్య, ఐ ఎఫ్ ఎస్ అధికారి (ఛత్తీస్ ఘడ్) జె.ఎ.సి.ఎస్.రావు, ప్రముఖ న్యాయవాది నందిపాటి శ్రీనివాసరావులతో పాటు విశ్రాంత అధ్యాపకులను ఎంపీ కేశినేని శివనాథ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మరో మూడు నెలల్లో కాలేజీలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. పేద , మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఉత్తమ విద్యావకాశాలు కల్పించాలనే సమున్నత లక్ష్యంతో స్థాపించబడిన విద్యాసంస్థ కెబిఎన్ కాలేజీ అంటూ కొనియాడారు. 60 ఏళ్ళ వేడుక చేసుకుంటున్న కెబిఎన్ కాలేజీ పూర్వవిద్యార్థులు వేలాదిగా దేశ విదేశాల్లో స్థిరపడ్డారన్నారు. చంద్రయాన్ ప్రయోగంలో కీలకమైన విడిభాగాలు తయారుచేసిన బి.ఎన్.రెడ్డి వంటి ప్రముఖుల ద్వారా కాలేజీ కీర్తి ఖండాంతరాలు దాటి వ్యాపించిందన్నారు. తాను ఇక్కడ చదువుకోకపోయినా, కెబిఎన్ కాలేజీ తన సొంత కాలేజీ అనే భావన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కెబిఎన్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కాజ రాఘవయ్య, సెక్రటరీ జె.ఎన్.శ్రీనివాస్, ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్స్ కమిటీ జనరల్ సెక్రటరీ గోపిశెట్టి మల్లయ్య, కెబిఎన్ కాలేజీ సెక్రటరీ తూనుకుంట్ల శ్రీనివాసు, వైస్ ప్రెసిడెంట్ చిట్టూరి నాగేంద్ర, ప్రెసిడెంట్ ఉసిరిక ఉమా మహేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, హిందూ హై స్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు లతో పాటు కెబిఎన్ కాలేజీ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# టీడీపీ బలం.. ధైర్యం.. తరగని ఆస్తి కార్యకర్తలే : ప్రత్తిపాటి

## ఉత్తమ కార్యకర్తల సమావేశంలో చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు వెల్లడి

చిలకలూరిపేట, (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ బలం.. ధైర్యం.. తరిగిపోని ఆస్తి కార్యకర్తలేనని, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధత, విధేయతలకు వారు ప్రతిరూపాలని, వారి తెగువ, పనితీరే కష్టకాలంలో పార్టీని ప్రజలకు చేరువ చేసిందని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఆదివారం చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తలతో సమావేశమయ్యారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేయడంలో మంచి పనితీరు కనబరిచిన 40 మంది పసుపు సైనికులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించి అభినందించారు. కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ సుపరిపాలన.. ప్రజలకు, రాష్ట్రానికి శ్రీరామరక్ష వంటిదన్నారు. అలానే పరిస్థితుల్ని బట్టి.. ప్రజల్ని వేధిస్తూ, రాష్ట్ర అభివృద్ధి, జనసంక్షేమాన్ని అడ్డుకునే రాక్షసమూకను తుదముట్టించే రామబాణం కూడా అవుతుందన్నారు. పార్టీ బలం.. బలహీనత రెండూ కార్యకర్తలేయువనేత, పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి లోకేశ్ కార్యకర్తలకు అన్నివేళలా అండగా నిలుస్తున్నారని, పార్టీ నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించే ఒకరిద్దరిపై కాస్త కరుకుదనంగా వ్యవహరించినా, ఆయన అందరికీ న్యాయమే చేస్తాడని ప్రత్తిపాటి పేర్కొన్నారు. టీడీపీ అధినేత.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం ఏపీని తప్పకుండా ప్రపంచం గర్వించేస్థాయిలో నిలుపుతుందని, అప్పుడు ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసి మరీ గర్వపడొచ్చన్నారు. తెలుగుదేశం బలం.. బలహీనత రెండూ కార్యకర్తలే అన్న ప్రతిపాటి.. వారు నిరాశగా, నిరాసక్తితో ఉండటం ప్రజలకు మంచిది కాదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాలకులు దౌర్జన్యాలు, దుర్మార్గాలను ఎదిరించి ప్రజల పక్షాన నిలిచిన కార్యకర్తలు.. అధికారంలోకి వచ్చాక కొంత అసంతృప్తికి గురై అలకబూనారని, అండగా నిలిచే అధినాయకత్వం ఉన్నంతకాలం, ఎవరూ నిరుత్సాహపడాల్సిన పనిలేదని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. 4 దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణంలో పార్టీ ఆటుపోట్లు.. ఒడిదుడుకులు.. కుట్రలుకుతంత్రాలు.. గెలుపోటముల్ని తట్టుకొని నిలబడటానికి కారణం కార్యకర్తల పనితీరేనని ప్రత్తిపాటి పేర్కొన్నారు. సూపర్ -6 సహా ఏడాదిలో మన మంచి ప్రభుత్వం అమలుచేసిన, చేయని హామీల్ని ప్రజలకు చేరువ చేశారని, సుపరిపాలనలో తొలి అడుగు పేరిట ప్రజలకు చేరువైన విధానం మున్ముందూ కొనసాగాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా అభినందనలు తెలిపిన ప్రత్తిపాటి.. అందరితో విడివిడిగా ఫోటోలు దిగి, వారి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కార్యకర్తలకు అండగా ఉంటాం

## ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయం నందు నిర్వహించిన "సుపరిపాలన – తొలి అడుగు" కార్యక్రమంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన టీడీపీ కార్యకర్తలకు ఘన సత్కార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. కార్యకర్తల ఆర్థిక అవసరాల కోసం, వారి కుటుంబాలకు ఆసరాగా నిలిచేందుకు 5 కోట్లు తన వ్యక్తిగత నిధులను వెచ్చిస్తున్నట్లు జీవీ ప్రకటించారు. ఈ నిధి ద్వారా ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తలకు ఆర్థిక సహాయం అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా "సుపరిపాలన – తొలి అడుగు" కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన ఉత్తమ కార్యకర్తలను నేతలు శాలువాలతో సత్కరించారు.



# వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ల పంపిణీ

## ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెనమలూరు మండలం పెనమలూరు గ్రామనికి చెందిన యెలే వెంకటేశ్వరరావుకు వికలాంగుల బ్యాటరీ సామర్థ్యంతో నడిచే ట్రై సైకిళ్లను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అందించారు. విభిన్నప్రతిభావంతులుగా, వివిధరకాల అనారోగ్యాల కారణంగా సమాజంలో సాధారణ జీవితానికి కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వైకల్యం పరిమాణాన్ని బట్టి 6,000 10,000 15,000 రూపాయల చొప్పున పింఛను రూపంలో ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా ప్రతినెలా మొదటితారీకున కూటమి నేతలే నేరుగా ఇంటికివెళ్ళి పింఛను అందిస్తున్నామన్నారు. అలాగే ఎక్కడికైనా ప్రయాణం చేయవలసి వస్తే గతంలో ట్రై సైకిళ్లను అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రస్తుతం మరింత సౌకర్యవంతంగా ఉండేలా ప్రస్తుతం 1రుకు లబ్ధిదారులకు బ్యాటరీతో నడిచే సైకిళ్లను అందిస్తున్నామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# హామీలన్నీ నెరవేరుస్తున్నాం

## ఆత్మకూరులో మంత్రి రామనారాయణరెడ్డి వెల్లడి



ఆత్మకూరు, (చైతన్యరథం): ఆత్మకూరు మండలం వాసిలి గ్రామంలో ఆదివారం జాతీయ రహదారి నుంచి వాసిలి గ్రామం వరకు సుమారు 49 లక్షల రూపాయలతో పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్లకు శంకుస్థాపన పూర్తయిన రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మంత్రి ఆనం మాట్లాడుతూ: నియోజకవర్గ పరిధిలో సుమారుగా ఐదు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు ద్వారా చివరి ఆయకట్టు భూములుకూడా వ్యవసాయ ఆమోదయోగ్యం పొందడం హర్షనీయమన్నారు. రాష్ట్రంలో అనేక లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు వ్యవసాయంలో అంతర్భాగమన్నారు. మరికొన్ని నూతన పథకాలను కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. కూటమి చేసిన వాగ్దానాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అందజేస్తున్నదన్నారు. ఈనెల 31 తారీఖున పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఇంటింటికి మూడు గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని అదనంగా నూతన గ్యాస్ కనెక్షన్ 200 ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో 761 పనులకు 50కోట్ల 72 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు నియోజకవర్గ ప్రజల శ్రీకారం చుట్టి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. బీటీ రోడ్లు 47 కిలోమీటర్ల మేర ఏర్పాటుకు చేయుటకు 26 కోట్ల 90 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వాసిలి ఎస్సీ కాలనీలో 69 లక్షల 30 వేల రూపాయలతో త్రాగునీటి పథకాన్ని ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. మండల పరిధిలో జలజీవన్ మిషన్ కింద 76 పనులకు 19 కోట్ల రూపాయలతో టెండర్ల ప్రక్రియ పూర్తి అయిందని నియోజకవర్గ పరిధిలో 336 పనులకు 6588. లక్షల రూపాయలతో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి పావని, మండల రెవెన్యూ అధికారి మండల అభివృద్ధి అధికారి పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి పొదిలి పట్టణంలోని పొదిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం మర్రిపూడి మండలోని గుండ్ల సముద్రం గ్రామానికి చెందిన కొల్ల నాగార్జున రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పొదిలి హాస్పిటల్లో ఉన్న వారి భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# సాయిబాబా మృతి టీడీపీకి తీరని లోటు

## నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి

కోవూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు, శ్రీ పిన్నమనేని సాయి బాబా మృతితో తెలుగుదేశం పార్టీ ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి నివాళులర్పించారు. సాయిబాబా గారు ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షుడుగా పనిచేస్తూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి అనేక హోదాల్లో పార్టీ కోసం ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. ఎల్లప్పుడూ హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరించేవారన్నారు. వ్యక్తిగతంగా ఆయనతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. తెలుగు విద్యార్థి నాయకునిగా ఉన్న సమయంలో సాయిబాబా తెలుగు యువత బాధ్యతలు సూచే వారన్నారు. ఈ సందర్భంగా వారితో కలసి అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అటువంటి నాయకుడు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులను మనో ధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి మృతికి సంతాపం తెలియచేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వెలిగండ్ల మండలంలో వైసీపీకి షాక్

## టీడీపీలో చేరిన ఎంపీపీ సహా పలువురు నేతలు, కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, (చైతన్యరథం): కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆధ సమక్షంలో వెలిగండ్ల మండలం ఎంపీపీ రామన మహాలక్ష్మి, వైస్ ఎంపీపీ ఎర్రబోయిన భారతి, వైసీపీ సీనియర్ నాయకుడు నాగూర్ యాదవ్, మాజీ జడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, కోటాలపల్లి సర్పంచ్ భాస్కర్ రెడ్డి తో పాటు 160 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారందరికీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పల్లాల నారపురెడ్డి, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, దొడ్డా సుబ్బారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. టీడీపీలో చేరిన ఎంపీపీ సహా పలువురు నేతలు పాల్గొన్నారు.



నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రతిభ కనపరిచిన క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లకు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలను అందజేశారు.

# అభివృద్ధి పనులకు సహకరించాలి : కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పిలుపు

నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొండ్లపూడి సంగం గిరిజన కాలనీలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన తరగతి గదిని టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కొండ్లపూడి గ్రామానికి ఇప్పటికే 75 లక్షల రూపాయలను అభివృద్ధి పనులకు కేటాయించామని గిరిధంరెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమంలో భాగంగా కొండ్లపూడి సంగంలో తాను పర్యటించినప్పుడు, స్థానిక ప్రజలు, విద్యార్థులు స్కూల్ బిల్డింగ్ సమస్యను నా దృష్టికి తీసుకుని వచ్చారన్నారు. ప్రభుత్వం ద్వారా స్కూల్ నిర్మాణానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి పై అధికారులకు పంపడం జరిగిందని వివరించారు. అయితే తాత్కాలికంగా విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు నెల్లూరు రూరల్ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనల మేరకు దాతల సహాయ సహకారాలతో తరగతి గదిని త్వరితిగతిన నిర్మించి, ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.



రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి మీ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు. పై కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, ఎంపీటీసీ గోళ్ళ ఉదయ్ భాస్కర్, గ్రామ సర్పంచ్ ఏకుల సుజాత, టిడిపి నాయకులు ఒంటేరు విజయ్ కుమార్, కరణం అశోక్ , సునీల్ యాదవ్, ప్రవీణ్, శేఖర్, రమేష్, సుధా, గంధం మహేష్ నాయుడు, భాస్కర్, వెంకటేశ్వర్లు, పరందామి రెడ్డి, ఖాదర్ వల్లి, చిన్నబ్బయ్య, కోటయ్య, నరసయ్య, ఉదయ్ కుమార్, కే.శ్రీను, సుధాకర్, బత్తల మహేష్, ఒంటేరు రవి, మన్నేపల్లి వెంకటేశ్వర్లు సయ్యద్ బాబా, హుస్సేన్, ప్రశాంత్, శరత్, బాలాజీ, సుదయ్య, ప్రసాద్, టి.అశోక్, పురుషోత్తం, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే కురుబల ఉన్నతి సాధ్యం

**జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంలో మంత్రి సవిత పిలుపు**



అనంతపురం, (చైతన్యరథం): కురుబలు అన్ని రంగాల్లో రాణించాలని విద్యతోనే అభివృద్ధి సాధ్యమని" అని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ స్పష్టం పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ అభినందన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతపురం గుత్తి రోడ్డు కనకదాసు కళ్యాణ మండపంలో ఘనంగా జరిగిన ఈ సభలో నూతన ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినవారు, పదోన్నతి పొందినవారు, నీట్ జేఈఈ పరీక్షల్లో గొప్ప ప్రతిభ చూపిన 104 మందికి మంత్రి సవితమ్మ ప్రోత్సాహకాలు ప్రదానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ కురుబ కులస్తులు విద్య, ఉద్యోగం, వ్యాపారం రాజకీయం అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండాలన్నారు. కురుబ కులస్తుల చిరకాలంగా ఎదురుచూస్తున్న శ్రీ భక్త కనకదాసు జయంతిని అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించడానికి శాశ్వత జీవో కూడావిడుదల చేశామన్నారు. అదేవిధంగా గుడికట్ల పూజారుల గౌరవేతనం ధూప దీప నైవేద్యాలకు అందచేయబోతున్నామన్నారు. ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ద్వారా వివరాలు సేకరిస్తున్నామన్నారు. విద్యతోనే కురుబల అభివృద్ధి సాధ్యమని ఐక్యమత్యంతో కురుబలు మెలగాల్సిన అవసరముందన్నారు. కురుబ, సామాజిక వర్గీయుంతా ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. విద్యతోనే పేదరికం దూరమవుతుందని, అన్ని రంగాల్లోనూ ఉన్నతి సాధ్యమవుతుందని తెలిపారు. కురుబ పేద విద్యార్థులకు అండగా నిలుద్దామని, అందుకు తాను వ్యక్తిగతంగా ఎల్లవేళలా సాయమందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ పార్థసారథి, సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్,బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్, బుల్లె శివ బాల ,మాజీ మేయర్ రాగే పరుశురాం, బోరంపల్లి ఆంజనేయులు ,కృష్ణమూర్తి, ఈశ్వరయ్య, కాణిపాక ఆలయ కమిటీ మెంబెర్ వసంతమ్మ, ఉద్యోగ సంఘం నాయకులు, నాగార్జున పద్మావతమ్మ, నాగరాజు, బండి నాగభూషన, కేసీ రామన్న హాస్పిటల్ డాక్టర్ మహేష్, ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు పద్మావతమ్మ కురుబ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా కురుబల ఆత్మీయ అభినందన సభ

అనంతపురం, (చైతన్యరథం): పట్టణంలోని గుత్తి రోడులోని శ్రీ భక్త కనకదాస కళ్యాణ మండపంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వ ఉద్యోగం, పదోన్నతి, పదవీ విరమణ , నీట్ జేఈఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆత్మీయ అభినందన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి, మంత్రి సవిత ముఖ్య అథులుగా హాజరయ్యారు. ఇతర కురవ సంఘం నాయకులు, కురబ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదాసు విగ్రహావిష్కరణ

**పాల్గొన్న మంత్రి సవిత**

పెనుకొండ, (చైతన్యరథం): నియోజకవర్గం సోమందేపల్లి మండలం రూకలపల్లి గ్రామంలో కురుబ కులస్తులు కోరిక మేరకు శ్రీభక్తకనకదాసు విగ్రహాన్ని తన తండ్రి యస్ రామచంద్ర రెడ్డిగారి జ్ఞాపకార్థం విగ్రహాన్ని గతంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత కులస్తులకు విరాళంగా అందజేశారు. ఆదివారం గ్రామంలో భక్తకనకదాసు జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కురుబ కులస్తులు ,కూటమి నాయకులు, రూకలపల్లి కురుబ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మంత్రాలయంలో వైసీపీ మటాష్

**మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి, సమక్షంలో వైసీపీ నుంచి 50 కుటుంబాలు టీడీపీలో చేరిక**



మంత్రాలయం, (చైతన్యరథం): మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం, కందుకూరు గ్రామంలో మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి, మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్ రామకృష్ణ రెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి 50 కుటుంబాలు టీడీపీలో చేరాయి. కూటమి ప్రభుత్వ పాలనకు, నారా చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వానికి మెచ్చి కందుకూరు వైసీపీ నాయకులు,కార్యకర్తలు చేరారు. అనంతరం ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ పాలనప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని, అందుకే రోజురోజుకీ టీడీపీ వైపు ప్రజలు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం, యువత భవిష్యత్తే లక్ష్యంగా టీడీపీ ముందుకు సాగుతోందని ప్రతి కార్యకర్తకు, ప్రతి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కోసిగి మండలం నాయకులు ముత్తురెడ్డి , మండల అధ్యక్షులు పల్లిపాడు రామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు జ్ఞానేశ్, మాజీ జడ్పీటీసీ రామకృష్ణ, సొసైటీ చైర్మన్ అయ్యన్న, అరివిలి వీరేష్, కందుకూరు గ్రామ టీడీపీ నాయకులు అయ్యన్న, రామిరెడ్డి, కృష్ణయ్య, దాన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అఖిల భారతీయ యాదవ మహాసభ

**ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న గుండుమల తిప్పేస్వామి**

పుట్టపర్తి, (చైతన్యరథం): సత్యసాయి జిల్లా పుట్టపర్తి సాయిరాం ఫంక్షన్ హాల్‌లో జరిగిన సత్యసాయి జిల్లా మొట్టమొదటి అఖిల భారతీయ యాదవ మహాసభ ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర యాదవ్ సంగం అధ్యక్షుడు లాక వెంగల రావు, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, జాతియ యాదవ సంగం నాయకులు అన్నా రామచంద్ర యాదవ్, జిల్లా యాదవ్ సంఘ అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, రాష్ట్ర యాదవ్ సంఘం ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ రాధకృష్ణ. సత్యసాయి జిల్లా యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే పార్టీకి అధినేతలు : ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

వేల్పనూరు, (చైతన్యరథం): కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అధినేతలు అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం వేల్పనూరు నందు ఉత్తమ కార్యకర్తల సమన్వయ సమావేశం నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం గత 18 నెలల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించి ప్రజల్లోకి మరింతగా వెళ్లాలని పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ



చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించి, పార్టీ కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని ఉత్తమ కార్యకర్తలుగా అభినందించి, అవార్డులతో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సత్కరించారు. అభివృద్ధిని విస్మరించి, శవరాజకీయలు చేయడం వైసీపీకి వెన్నతో పెట్టిన విద్యన్నారు. వైయస్ జగన్ ఏనాడూ సొంత కార్యకర్తలను పట్టించుకోలేదన్నారు. కార్యకర్తే అధినేత అని ప్రకటించిన పార్టీ తెలుగు దేశం మాత్రమేనన్నారు. వైసీపీ ఫేక్ ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను కోరారు.



# గానవి కేసులో ట్విస్టులు కుటుంబసభ్యులపై కేసు

గానవి కేసులో ట్విస్టుల మీద ట్విస్టులు వెలుగులోకి వస్తున్నాయి. గానవి కుటుంబసభ్యులపై పోలీసులు కేసు నమోదు చేశారు. గానవి ఆత్మహత్య చేసుకోవడానికి కారణం ఆమె తల్లిదండ్రులేనంటూ అత్తింటి వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో తెలిపిన వివరాల మేరకు.. సురాజ్‌తో పెళ్లికి ముందే గానవి ఓ యువకుడిని ప్రేమించింది. ఇద్దరూ పెళ్లి కూడా చేసుకోవాలని అనుకున్నారు. ఈ విషయం గానవి ఇంట్లో వాళ్లకు తెలియగానే ఆగ్రహానికి గురయ్యారు. ప్రేమ పెళ్లికి ఒప్పుకోలేదు. వేరే వ్యక్తితో పెళ్లి చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలోనే సురాజ్‌కు ఇచ్చి పెళ్లి చేశారు. పెళ్లి తర్వాత కొత్త జంట హనీమూన్ కోసం శ్రీలంక వెళ్లింది. అక్కడికి వెళ్లిన తర్వాత గానవి తన ప్రేమ సంగతి భర్తకు చెప్పింది. తనకు ఇష్టం లేకపోయినా బలవంతంగా పెళ్లి చేశారని చెప్పింది. ఇది విని సురాజ్ షాక్ అయ్యాడు. హనీమూన్ మధ్యలోనే క్యాన్సిల్ అయింది. ఇద్దరూ బెంగళూరుకు తిరిగి వచ్చేశారు. గానవి కుటుంబసభ్యులు ఆమెను పుట్టింటికి తీసుకెళ్లి పోయారు. డిసెంబర్ 24న గానవి ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. గానవి మరణానికి కారణంగా సురాజ్ అంటూ ఆమె తల్లి వేధింపులు మొదలు పెట్టింది. సురాజ్ కుటుంబంపై వరకట్నం వేధింపుల కేసు పెట్టింది. గానవి సూసైడ్‌పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సూరజ్‌తో పాటు అతడి కుటుంబసభ్యులను విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తల్లి జయంతి, సోదరుడు సంజయ్‌తో కలిసి నాగ్‌పూర్ వెళ్లిపోయాడు. పోలీసులు చెబుతున్న దాని ప్రకారం.. గానవి ఆత్మహత్య చేసుకోవటానికి కారణం సూరజ్ అని ఆరోపిస్తూ గానవి కుటుంబసభ్యులు అతడిపై యుద్ధం ప్రకటించారు. అతడిని వేధింపులకు గురి చేస్తూ ఉన్నారు. వారి వేధింపులు సూరజ్ తట్టుకోలేకపోయాడు. ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. అతడి తల్లి జయంతి కూడా ఆత్మహత్యకు ప్రయత్నించింది. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది.

## క్రెడిట్ కార్డు ఆఫర్..ఫోన్‌లోనే దరఖాస్తు.. ఆరు నెలల్లో జీవితం తారుమారు

క్రెడిట్ కార్డు లేకపోయినా రూ.14 లక్షల బిల్లు రావడంతో ఓ వ్యక్తికి ఊహించని షాక్ తగిలింది. చివరకు వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించడంతో ఊరట దక్కింది. బెంగళూరులో వెలుగు చూసిన ఈ ఘటన ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది. అవినాశ్ అనే వ్యక్తి ఓ ఫిన్‌టెక్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. 2023లో ఒకసారి అతడికి రిజ్వాన్ అనే వ్యక్తి ఫోన్ చేశాడు. తాను యాక్సిస్ బ్యాంకు ప్రతినిధిని అని చెప్పుకున్నాడు. ఓ క్రెడిట్ కార్డు ఆఫర్ ఉందని, వెంటనే క్లెయిమ్ చేసుకుంటే బోలెడన్ని ప్రయోజనాలు కలుగుతాయని చెప్పాడు. దీంతో, అవినాశ్ ఫోన్ ద్వారా కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఆధార్, పాన్, శాలరీ స్లిప్స్ వంటి వాటిని సమర్పించాడు. ఆ తరువాత కొన్ని రోజులకు అవినాశ్ దరఖాస్తు తిరస్కరణకు గురైనట్టు సమాచారం అందింది. దీంతో, అవినాశ్ ఆ విషయాన్ని అక్కడితో మర్చిపోయాడు. ఇది జరిగిన ఆరు నెలలకు అవినాశ్‌కు ఊహించని సమస్య ఎదురైంది. క్రెడిట్ కార్డు బాకీ రూ.14.2 లక్షలకు చేరిందంటూ బ్యాంకు ప్రతినిధులు సంప్రదించడంతో షాకవడం అతడి వంతైంది. ఈ క్రమంలో అవినాశ్ జరిగినదంతా చెప్పుకొచ్చాడు. తనకు ఏమీ తెలియదని స్పష్టం చేశారు. తనకు ఇంతవరకూ కార్డే అందలేని అన్నాడు. అతడి వాదనను తిరస్కరించిన బ్యాంకు ఏజెంట్ ఒత్తిడి పెంచడంతో చివరకు బాధితుడు పోలీసులు ఫిర్యాదు చేశాడు. ఆ తరువాత బ్యాంకుకు కూడా ఈమెయిల్ చేశాడు. తగిన చర్యలు తీసు కుంటామని చెప్పిన బ్యాంకు ఆ తరువాత ఎలాంటి చర్యలు తీసుకోకపోగా లోన్ రికవరీ ఒత్తిడి పెరిగింది. దీంతో, బాధితుడు వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు. ఈ క్రమంలో వినియోగదారుల కమిషన్ నుంచి బ్యాంకుకు నోటీసులు అందినా స్పందించలేదు. దీంతో, వినియోగదారుడి ఫిర్యాదుపై బ్యాంకు తగిన చర్యలు తీసుకోలేదని కమిషన్ అభిప్రాయపడింది. ఈ లావాదేవీలు అనుమానాస్పదంగా ఉన్నాయని చెప్పింది. లోన్ రికవరీని తక్షణం నిలిపివేయాలని ఆదేశించడంతో పాటు బాధితుడికి న్యాయఖర్చుల కింద రూ.2 వేలు చెల్లించాలని ఆదేశించింది.



# 2025లో భారత్ గర్వించదగ్గ క్షణాలు

**- ఆపరేషన్ సిందూర్ మారుతున్న భారతావనికి నిదర్శనం**

**-మన్‌కీ బాత్‌లో గుర్తుచేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ**



ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నిర్వహించిన ఈ ఏడాది చివరి మన్ కీ బాత్ కార్యక్రమంలో దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. 129వ మన్ కీ బాత్‌లో 2025 సంవత్సరంలో భారతదేశం సాధించిన విజయ క్షణాలను ప్రధాని గుర్తుచేసుకున్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్‌ను మారుతున్న భారతావనిగా అభివర్ణించి, సైనిక విజయాన్ని దేశవ్యాప్త దేశభక్తిని పెంచిన ఘటనగా ప్రధాని ప్రశంసించారు. ఈ ఏడాది భారత్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చూపిన ధైర్యం, స్వదేశీ ఆయుధాలు, టెక్నాలజీ ఉపయోగం ద్వారా సాధించిన విజయాలను మోదీ ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా దేశం ఉగ్రవాదాన్ని రూపుమాపే నిర్ణయాన్ని చాటిందని, ఇది కేవలం సైనిక చర్య కాదు.. మారుతున్న భారత్ బలాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. అంతేకా కుండా, గిర్ అడవుల్లో ఆసియాటిక్ సింహాల సంఖ్య పెరుగుదల, మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి, మహిళా సాధికారత వంటి అంశాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. వోకల్ ఫర్ లోకల్‌ను మరింత బలోపేతం చేయాలని, దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రధాని పిలుపునిచ్చారు.

# జలాంతర్గామిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాణం

**- కార్వార్‌లో విహారయాత్ర**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కర్ణాటకలోని కార్వార్ నౌకాదళ స్థావరంలో జలాంతర్గామి విహారయాత్రను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె కల్వరి తరగతి జలాంతర్గామి అయిన ఐఎన్‌ఎస్ వాఘ్‌షీర్‌లో ప్రయాణించి దీనికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రయాణంలో రాష్ట్రపతితో పాటు నౌకదళ ప్రధాన అధికారి దినేశ్ కే.త్రిపాఠి కూడా ఉన్నారు. త్రివిధ దళాలకు సుప్రీమ్ కమాండర్ అయిన రాష్ట్రపతి ముర్ము.. ఈ సబ్‌మెరైన్‌లో ప్రయాణించడం ఇదే తొలిసారి. అంతకంటే ముందు.. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్ కల్వరి శ్రేణి జలాంతర్గామిలో ప్రయాణించారు.





# పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

**నిలిచిపోయిన రాకపోకలు**

పాట్నా: బీహార్‌లో రైలు ప్రమాదం సంభవించింది. గూడ్స్ రైలు పట్టాలు తప్పి బ్రిడ్జి పైనుంచి కింద పడింది. వంతెన పైనుంచి 8 గూడ్స్ వ్యాగిన్లు కిందపడ్డాయి. శనివారం అర్ధరాత్రి లహాబాన్– సిముల్‌తలా స్టేషన్ల మధ్య ఈ ఘటన చోటు చేసుకుంది. అసన్‌సోన్ నుంచి సీతా మర్హీ వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న రైల్వే ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. ఈ మార్గంలో రైళ్ల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఈస్ట్ సెంట్రల్ రైల్వే సీపీఆర్ఓ ప్రకటించారు. సహాయక చర్యలు పూర్తయిన వెంటనే.. ఈ మార్గంలో రైళ్ల రాకపోకలను పునరుద్ధరిస్తామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.





## సినీ ప్రస్థానానికి స్వస్తి

**టీవీకే అధినేత విజయ్ నిర్ణయం**

తమిళ నటుడు, టీవీకే అధినేత దళపతి విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తన సినీ ప్రస్థానానికి పూర్తిగా స్వస్తి పలుకుతున్నట్లు ప్రకటించారు. జన నాయగన్ అనే సినిమానే తన ఆఖరి చిత్రమని అధికారికంగా ప్రకటించారు. విజయ్ తీసుకున్న ఈ నిర్ణయంతో ఫ్యాన్స్ తీవ్ర నిరాశలోకి వెళ్లిపోయారు. విజయ్ కథానాయకుడిగా నటించిన జననాయగన్ సినిమా ఆడియో విడుదల వేడుక మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో జరిగింది. రాజకీయాల్లోకి ప్రవేశించిన విజయ్‌కి ఈ సినిమా చివరి చిత్రం కావడంతో అభిమానులు ఈ వేడుకకు పెద్దఎత్తున హాజరయ్యారు. ఇది మలేషియా రికార్డ్ బుక్‌లో కూడా చోటు చేసుకుంది. ఈ సందర్భంగా ఆ ప్రకటన చేశారు.

# ఎన్నికల్లో గ్యాంగ్‌స్టర్ నామినేషన్!

**చేతులను తాళ్లతో కట్టేసి తీసుకొచ్చిన పోలీసులు**

ముఖం కనిపించకుండా నల్లని వస్త్రాన్ని కప్పి.. చేతులనూ తాళ్లతో కట్టేసి అతడిని పోలీసులు సినీఫక్కీలో తీసుకొచ్చారు. ఆ తరువాత అత డు దర్జాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలిచేందుకు నామినేషన్ దాఖలు చేశాడు. ఈ నాటకీయ ఘటన మహారాష్ట్రలోని పుణెలో చోటు చేసుకుంది. ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్న గ్యాంగ్‌స్టర్ బంధు అండేకర్ తాజాగా ఇలా నామినేషన్ దాఖలు చేశాడు. ఆయుష్ కోమ్కర్ అనే వ్యక్తి హత్య కేసులో బంధు అలియాస్ సూర్యకాంత్ రాణోజీ అండేకర్ నిందితుడిగా ఉన్నారు. సెప్టెంబర్ 5న ఆయుష్ నానా పేట్ ప్రాంతంలో హత్యకు గురయ్యాడు. అతడిపై కాల్పులు జరపడంతో మృతిచెందాడు. ఆయుష్ కోమ్కర్ తండ్రి పేరు గణేశ్ కోమ్కర్. బంధు అండేకర్ తనయుడు వనరాజ్ అండేకర్ హత్య కేసులో ఆయన నిందితుడిగా ఉన్నారు. వనరాజ్ గతంలో ఎన్సీపీ తరపున కార్పొరేటర్‌గా ఉన్నారు. ప్రస్తుతం బంధు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న




బంధు అండేకర్ సోదరి సోనాలీ అండేకర్, మరో బంధువు లక్ష్మీ అండేకర్ కూడా నామినేషన్లు దాఖలు చేశారు. బంధు అండేకర్‌ను పోలీసులు పటిష‘ భద్రత మధ్య భవానీ పేట్‌లోని నామినేషన్ ఫైలింగ్ సెంటర్‌కు తీసుకొచ్చారు. యరవాడ సెంట్రల్ జైల్ నుంచి పోలీసు వ్యానులో తీసుకొచ్చారు. అండేకర్ ముఖం కనిపించకుండా నల్లని వస్త్రం కప్పి, చేతులను తాళ్లతో కట్టేసి నామినేషన్ కేంద్రం లోపలకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అండేకర్ పెద్దపెట్టున నినాదాలు చేశారు. భవానీ పేట్ వార్డ్ ఆఫీసు అభ్యర్థులుగా వారు నామినేషన్ దాఖలు చేశారని అండేకర్ తరపు న్యాయవాది తెలిపారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా ఎమ్‌సీఓసీఏ ప్రత్యేక కోర్టు అండేకర్‌కు ఇటీవలే కొన్ని పరిమితులతో కూడిన అనుమతిని జారీ చేసింది.

# కాదంటే.. సైనిక చర్యే

## ఉక్రెయిన్‌కు పుతిన్ స్ట్రాంగ్ వార్నింగ్ - శాంతియుత పరిష్కారానికి రావాలని హితవు

రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు శాంతి చర్చలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతియుత మార్గం ద్వారా సమస్య పరిష్కారానికి ఉక్రెయిన్ ముందుకు రాకపోతే.. సైనిక మార్గాలను అనుసరించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ భేటీ కానున్న నేపథ్యంలో.. పుతిన్ ఈ హెచ్చరికలు చేయడం గమనార్హం. రష్యా మిలిటరీ కమాండ్ పోస్టును పుతిన్ సందర్శించారు. ఈ సందర్భంగా చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ వాలెరీ గెరిసిమోవ్, రష్యన్ దళాలతో చర్చించారు. అనంతరం పుతిన్ మాట్లాడుతూ.. ఒకవేళ ఉక్రెయిన్ అధికారులు ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు ఇష్టపడకపోతే.. ప్రత్యేక సైనిక చర్యతో



తమ లక్ష్యాలను సాధిస్తామని హెచ్చరించారు. శాంతి చర్చలపై ఉక్రెయిన్ అధికారులకు పెద్దగా ఆసక్తి లేనట్లుగా ఉందని.. సమస్య పరిష్కారానికి వాళ్లు తొందరపడటం లేదన్నారు.

**రష్యా సహకారం అవసరం: కార్నీ**

ట్రంప్ సమావేశానికి ముందు కెనడా ప్రధాని మార్క్ కార్నీతో జెలెన్ స్కీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్నీ మాట్లాడుతూ.. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు రష్యా సహకారం అవసరమన్నారు. కీవ్‌పై తాజాగా మాస్కో జరిపిన దాడులను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు అదనంగా 2.5బిలియన్ డాలర్ల ఆర్థిక సాయాన్ని కార్నీ ప్రకటించారు. శనివారం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా భారీగా డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులతో దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడులను జెలెన్ స్కీ తీవ్రంగా ఖండించారు. ఉక్రెయిన్ దౌత్యపరమైన మార్గాలకు కట్టుబడి ఉందని.. మాస్కోనే యుద్ధం పొడిగించాలని చూస్తోందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

# పాక్‌కు అమెరికా ఆఫర్..

## ఖనిజాన్వేషణలో కలిసి పనిచేసే అవకాశం - పాక్‌కు లోకోమోటివ్‌ల విక్రయానికి సన్నాహాలు


అమెరికా-పాకిస్థాన్ వాణిజ్య బంధం మరింత బలపడుతోంది. ఈ క్రమంలో అమెరికా తన లోకోమోటివ్ రైళ్లను పాక్‌కు విక్రయించేందుకు సన్నాహాలు చేపట్టినట్టు తెలుస్తోంది. దీంతోపాటు పాకిస్థాన్‌లో అరుదైన ఖనిజాల అన్వేషణకు కూడా సమష్టిగా కృషి చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని పాక్ పత్రిక ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ తన కథనంలో పేర్కొంది. ఈ ఏడాది అక్టోబర్‌లో పాక్ ఆర్థిక మంత్రి మహమ్మద్ ఔరంగజేబు వాషింగ్టన్‌ను సందర్శించినప్పుడు వీటిపై చర్చలు మొదలయ్యాయి. ఆ తర్వాత నుంచి అమెరికాకు ప్రయోజనాలు కల్పించేలా పాక్ అధికారులు చర్చలు చేపట్టారు. అధ్యక్షుడు ట్రంప్‌నకు సలహాదారు అయిన రేమాండ్ ఎమోరి కాక్స్, అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల విషయంలో సలహాదారు అయిన రికీ గిల్ స్వయంగా పాక్‌తో చర్చలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అమెరికా తయారీ లోకోమోటివ్‌లను పాక్ కొనుగోలు చేయాలని గిల్ కోరినట్టు



తెలుస్తోంది. ఇప్పటికే పాక్ ఆ దేశం తయారీ 55 లోకోమోటివ్‌లను వాడుతోంది. కాకపోతే ప్రస్తుతం పాక్ రైల్వేవద్ద తగినంత నగదు లేదు. స్టార్ లింక్ ఇంటర్నెట్ అనుమతులను కూడా సానుకూలంగా పరిశీలించాలని కూడా రికీ గిల్ కోరినట్టు సమాచారం. ఈ క్రమంలో అమెరికన్ కంపెనీలపై పాకిస్థాన్ 5 శాతం డిజిటల్ పన్నును కూడా తొలగించింది.

ఖనిజాల రంగంలో పెట్టుబడి పెట్టేందుకు అమెరికా 135 బిలియన్ డాలర్లను సిద్ధం చేసింది. ఈ క్రమంలో బలోచిస్థాన్‌లోని రెకో డిక్ మైనింగ్ కంపెనీకి 1.25 బిలియన్ డాలర్లను తమ దేశ ఎగ్జిమ్ బ్యాంక్ ద్వారా అమెరికా మంజూరు చేయించింది. ఇక పాకిస్థాన్ ఖనిజాల నిల్వలను గుర్తించే విషయంలో, కృత్రిమ మేధ అభివృద్ధిలో అమెరికా-పాక్ కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. ఈ ఏడాది పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ అమెరికా పర్యటనతో ఇరు దేశాల సంబంధాల్లో భారీ మార్పులు చోటు చేసుకొన్నాయి.

# శాంతి పరిరక్షణకు సై



**- హమాస్ నిరాయుధీకరణ మాకు సంబంధముండదు**

**- గాజా శాంతి ప్రణాళికలో అమెరికాకు పాక్ మెలిక**

గాజాలో ఇంటర్నేషనల్ స్టెబిలైజేషన్ ఫోర్స్‌లో భాగంగా తమ దళాలను పంపించడానికి సానుకూలంగా స్పందించిన పాక్.. ఇందుకు ఓ మెలిక పెట్టింది. అమెరికా ప్రతిపాదిత 20 అంశాల ప్లాన్‌లో హమాస్‌ను నిరాయుధీకరించాలన్న పాయింట్‌ను తొలగించినప్పుడే తాము భాగమవుతామంది. ఈమేరకు పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్టెబిలైజేషన్ ఫోర్స్ (ఐఎస్‌ఎఫ్)లో తమ దేశం భాగం కావడం చాలా సున్నితమైన అంశంగా అభివర్ణించారు. శాంతిని పరిరక్షించే దళంగానే పాకిస్థాన్ కొనసాగుతుందన్నారు. "మమ్మల్ని శాంతి నెలకొల్పే చర్యలు లేదా హమాస్ నిరాయుధీకరణలో భాగం చేయకుండా కేవలం శాంతి పరిరక్షణ చేసేందుకు అయితే ఆ దళంలో సంతోషంగా భాగం అవుతాము. శాంతిని కొనసాగించడంలో మా పాత్ర చాలా పరిమితం" అని పేర్కొన్నారు. అమెరికా ప్రతిపాదిత శాంతి ప్రణాళిక రెండో దశలో హమాస్‌ను నిరాయుధీకరణ చేయడమే ప్రధాన అంశంగా ఉంది. గాజాలో శాంతి స్థాపించడంలో ఇదే ముఖ్యమైన దశగా అమెరికా విశ్వసిస్తోంది. ఇటీవల అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ గాజాకు బలగాలు పంపుతామని పాకిస్థాన్ ఆఫర్ చేసినట్టు పేర్కొన్నారు. దీంతోపాటు పలు దేశాలు కూడా దీనిలో భాగమయ్యేందుకు ఆసక్తిగా ఉన్నట్టు చెప్పారు. హమాస్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణను కొనసాగించేందుకు ఐఎస్‌ఎఫ్ కృషి ఉపయోగపడుతుందని ట్రంప్ కార్యవర్గం బలంగా విశ్వసిస్తోంది.

# 'సిందూర్'వేళ.. బంకర్లో దాక్కోమన్నారు



పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అక్కడ అగ్ర నాయకత్వానికి వణుకుపుట్టినట్టు తెలిసింది. భారత్ ఆపరేషన్ నేపథ్యంలో బంకర్‌లోకి వెళ్లిపోవాలని తమ సైన్యం సూచించిన మాట వాస్తవమేనని పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ అంగీకరించారు. ఇటీవల ఓ బహిరంగ సభలో ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించారు. "మిలటరీ సెక్రటరీ నా దగ్గరకు వచ్చి ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ దాడులు చేస్తోంది. యుద్ధం ప్రారంభమైంది. బంకర్లోకి వెళ్దాం" అని తనను అప్రమత్తం చేసినట్లు జర్దారీ వెల్లడించారు. అయితే, ఆయన సలహాను తాను తిరస్కరించానని చెప్పారు. పాక్, పీవోకేలలోని సైనిక, ఉగ్ర శిబిరాలను లక్ష్యంగా చేసుకొని భారత సైన్యం మే 7న ఆపరేషన్ చేపట్టింది. పలు ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది.

# హాదీ హంతకులు భారత్‌కు పరారీ

**ప్రకటించిన బంగ్లాదేశ్ పోలీసులు**

**భారత్‌తో సంప్రదింపులు జరుపుతున్నామంటూ వెల్లడి**

గతేడాది విద్యార్థి ఉద్యమంతో హసీనా ప్రభుత్వాన్ని కూలదోయడంలో కీలక పాత్ర పోషించిన నాయకుడు షరీఫ్ ఉస్మాన్ బిన్ హాదీ హత్యతో బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. అతడి హత్య కేసుపై దర్యాప్తు చేపట్టిన బంగ్లాదేశ్ పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. స్థానిక మీడియా కథనం ప్రకారం.. ఢాకా మెట్రోపాలిటన్ పోలీసులు తాజాగా ఇచ్చిన మీడియా బ్రీఫింగులో హాదీ హత్య కేసులో ప్రధాన అనుమానితులుగా ఉన్న ఫైసల్ కరీం మసూద్, అలంగీర్ షేక్ భారత్‌కు పారిపోయినట్టు తెలిపారు. హత్య తర్వాత నిందితులు మేఘాలయ సరిహద్దు గుండా భారత్‌కు పారిపోయారన్నారు. అనుమానితులు భారతదేశంలోకి ప్రవేశించిన వెంటనే 'పూర్తి' అనే వ్యక్తిని కలిశారని.. తర్వాత సామి అనే ట్యాక్సీ డ్రైవర్ వారిని మేఘాలయలోని తురా నగరానికి తీసుకువెళ్లాడని అదనపు కమిషనర్ ఎస్ఎన్ నజ్రుల్ ఇస్లాం తెలిపారు. అనుమానితులకు సాయం చేసిన ఇద్దరు వ్యక్తులను భారత పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తమకు సమాచారం అందిందన్నారు. బంగ్లాదేశ్ నుంచి పారిపోయిన ఇద్దరినీ తమకు అప్పగించే విషయంలో భారత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలిపారు. దీనిపై భారత అధికారులు స్పందించాల్సి ఉంది.



# బంగ్లా ఉద్రిక్తతలపై లండన్‌లో నిరసనలు!

***- హిందూ సమాజం వద్ద నిరసనను అడ్డుకున్న ఖలీస్థానీలు***

బంగ్లాదేశ్‌లో నెలకొన్న ఉద్రిక్తతలకు వ్యతిరేకంగా లండన్‌లోని ఆ దేశ హైకమిషన్ వెలుపల చేపట్టిన ఆందోళనలను ఖలిస్థానీలు అడ్డుకున్నారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతోన్న హింసను వ్యతిరేకిస్తూ.. శనివారం హిందూ సమాజం వద్ద నిరసన చేపట్టారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న ఖలిస్థానీలు జెండాలతో భారత వ్యతిరేక నినాదాలు చేస్తూ.. నిరసనకారులను ఇబ్బందిపెట్టారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో మైనార్టీ ప్రజలను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న హింసాత్మక ఘటనలను కాంగ్రెస్ నేత రషీద్ అల్వి ఖండించారు. దీనికి అక్కడి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. వీటిపట్ల భారత ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసినంత మాత్రాన ఎటువంటి ప్రయోజనం ఉండదని.. ఎందుకంటే భారత్‌లో కూడా మైనార్టీలు దారుణ పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు ఆ పార్టీకి భారత్‌పై ఉన్న వ్యతిరేకతను తెలియజేస్తున్నాయని భాజపా ఆగ్రహం వ్యక్తం చేసింది.




**ప్రపంచం గొంతు విప్పాలి: రో ఖన్నా**

ఇదిలావుంటే.. బంగ్లాదేశ్‌లో హిందువులకు వ్యతిరేకంగా జరుగుతున్న దాడులపై అమెరికన్ కాంగ్రెస్ సభ్యుడు రో ఖన్నా ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశాడన్న ఆరోపణలపై దీపూ చంద్రదాస్ అనే యువకుడిని ఓ మూక హత్య చేసిన సంగతి తెలిసిందే. దీన్ని రో ఖన్నా తీవ్రంగా ఖండించారు. ఇలాంటి విద్వేషపూరిత చర్యలకు వ్యతిరేకంగా ప్రపంచం తన గొంతుకను వినిపించాలని ఎక్స్ వేదికగా పిలుపునిచ్చారు.

బంగ్లాదేశ్‌లో వస్త్ర కార్మికుడు దీపూ చంద్రదాస్ హత్య అత్యంత భయంకరమైనదని రో ఖన్నా అభివర్ణించారు. విద్వేషం, మతతత్వంతో జరుగుతున్న ఇలాంటి నీచమైన చర్యలను కచ్చితంగా ఖండించాలన్నారు. వాటికి వ్యతిరేకంగా అందరూ గళం విప్పాలని పిలుపునిచ్చారు. అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి కూడా ఈ ఘటనను ఖండించారు. బంగ్లాదేశ్‌లోని అన్ని వర్గాల భద్రత కోసం ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను స్వాగతిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా మత, భావ ప్రకటన స్వేచ్ఛకు అమెరికా మద్దతిస్తుందన్నారు. యువ నాయకుడు ఇంకిలాబ్ మోంచో నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్యతో ఆ దేశంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీపూ దాస్ హత్య జరిగింది. ఈ ఉదంతం మరవకముందే అమృత్ మొండల్ అలియాస్ సామ్రాట్ అనే వ్యక్తి గ్రామస్థుల మూక దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనలపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

# చెలరేగిన భారత బ్యాటర్లు

**- నాలుగో టీ20 లోనూ శ్రీలకంపై ఘన విజయం**
**- మంధాన ప్రపంచ రికార్డ్**

శ్రీలంక మహిళా క్రికెట్ జట్టుతో తిరువనంతపురం వేదికగా జరిగిన నాలుగో టీ20లో టీమిండియా అమ్మాయిలు చెలరేగారు. శ్రీలంకపై ఘన విజయం సాధించారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత బ్యాటర్లు పరుగుల వరద పారించారు. నిర్ణీత 20 ఓవర్లకు 2 వికెట్లు కోల్పోయి 221 పరుగులు సాధించారు. ప్రత్యర్థి శ్రీలంకకు 222 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించారు. ఓపెనర్లు స్మృతి మంధాన(80: 48 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సులు), షెఫాలీ వర్మ(79: 46 బంతుల్లో 12 ఫోర్లు, 1 సిక్స్) యధావిధిగా దంచికొట్టారు. అద్భుత ప్రదర్శనతో హాఫ్ సెంచరీలు నమోదు చేశారు. తృటిలో తమ సెంచరీలను మిస్ చేసుకున్నారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు ఏకంగా 162 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. రిచా ఘోష్(40), హర్మన్ ప్రీత్ కౌర్(16) నాటౌట్‌గా నిలిచారు. వీరిద్దరూ కలిసి 52 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. శ్రీలంక బౌలర్లలో మాల్షా షెహనీ, నిమిషా మదుషని చెరో వికెట్ తీసుకున్నారు.

**పోరాడి ఓడిన శ్రీలంక**

అనంతరం 222 పరుగుల లక్ష్య సాధనతో బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక చివరికంటా పోరాడింది. 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 191 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. తొలి నుంచే భారీ షాట్లు ఆడుతూ స్కోరును పరుగులు పెట్టించారు. చామారి ఆటపట్టు 37 బంతుల్లో 52, హాసిని పెరీరా 20 బంతుల్లో 33 పరుగులు చేశారు.




**స్మృతి మంధాన ప్రపంచ రికార్డు**

టీమిండియా స్టార్ బ్యాటర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన చరిత్ర సృష్టించింది. తిరువనంతపురం



వేదికగా శ్రీలంకతో జరుగుతున్న నాలుగో టీ20లో కీలక మైలురాయిని అందుకుంది. అంతర్జాతీయ మహిళల క్రికెట్ చరిత్రలో 10 వేల పరుగులు పూర్తి చేసుకున్న రెండో భారత బ్యాటర్‌గా, ఓవరాల్‌గా నాలుగో బ్యాటర్‌గా రికార్డులెకెక్కింది. అత్యధిక రన్స్ చేసిన మహిళా క్రికెటర్ల జాబితాలో స్మృతి కంటే ముందు.. మిథాలీ రాజ్(10,868) అగ్రస్థానంలో కొనసాగుతున్నాయి. న్యూజిలాండ్‌కు చెందిన సుజీ బేట్స్(10,652), ఇంగ్లండ్‌కి చెందిన షార్లెట్ (10, 273) ఉన్నారు. కాగా స్మృతి(80) శ్రీలంకతో మ్యాచులో 11 ఫోర్లు, 3 సిక్సు తో మెరుపు ఇన్నింగ్స్ ఆడింది. అద్భుత ప్రదర్శనతో దూకుడు ప్రదర్శించి తన టీ20 కెరీర్‌లో 32వ హాఫ్ సెంచరీని పూర్తి చేసుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఆది నుంచి అద్భుత ప్రదర్శన చేస్తుంది. 18.3 ఓవర్లకు 2 వికెట్లు కోల్పోయి 191 పరుగులు చేశారు బ్యాటర్లు. షెఫాలీ వర్మ(79), స్మృతి మంధాన(80) తృటిలో సెంచరీలు మిస్ చేసుకున్నారు.

# టెస్టు కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్..

**- ఖండించిన బీసీసీఐ ప్రధాన కార్యదర్శి**

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై గత కొద్ది రోజులుగా తీవ్ర విమర్శలు వస్తున్న సంగతి తెలిసిందే. స్వదేశంలోనే న్యూజిలాండ్, సౌతాఫ్రికాపై టీమిండియా క్లీన్ స్వీప్ అవ్వడంతో గంభీర్‌ను కోచ్ పదవి నుంచి తొలగించాలని డిమాండ్లు వచ్చాయి. వీటన్నింటి నడుమ అన్ని ఫార్మాట్ల కోచ్‌గా ఉన్న గంభీర్‌ను పరిమిత ఓవర్ల క్రికెట్‌కే పరిమితం చేస్తారంటూ వార్తలూ వచ్చాయి. టెస్టుల్లో అతడి పనితీరు సరిగ్గా లేదని.. దీంతో బీసీసీఐ కొత్త కోచ్‌పై దృష్టి పెడుతుందని.. ఇప్పటికే దిగ్గజ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్‌తో చర్చలు జరిపిందని వార్తలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఈ వార్తలపై బీసీసీఐ తీవ్రంగా స్పందించింది. టెస్ట్ కోచ్ మార్పుపై జరుగుతున్న ప్రచారాన్ని బీసీసీఐ ప్రధాన కార్యదర్శి దేవజిత్ సైకియా ఖండించారు. 'గౌతమ్ గంభీర్‌ను మారుస్తారని వస్తున్న వార్తల్లో నిజం లేదు. అవన్నీ పుకార్లే. ఇప్పటి వరకు ఎలాంటి చర్చ జరగలేదు. కాంట్రాక్ట్ ప్రకారం గంభీర్ కొనసాగుతాడు. మేం ఎవరినీ సంప్రదించలేదు. గంభీర్‌తో కాంట్రాక్ట్ 2027 వన్డే ప్రపంచ కప్ వరకూ ఉంది. కోచింగ్ వ్యవస్థలో ఎలాంటి మార్పులు జరగవు. గంభీర్‌పై మాకు నమ్మకం ఉంది. అసలు ఇలాంటి వార్తలు ఎలా వస్తాయో కూడా అర్థం కావడం లేదు. ఎంతో నమ్మకమైన న్యూస్ ఏజెన్సీలు కూడా ఇలాంటివి ప్రచురితం చేయడం పద్ధతి కాదు. బయట ప్రజలు తమకు తోచిన విధంగా ఆలోచిస్తుం టారు. బీసీసీఐ ఎలాంటి నిర్ణయాలు తీసుకో లేదు. ఇదంతా ఎవరో కల్పించిన ఊహాజని తమైన వార్త' అని దేవజిత్ సైకియా స్పష్టం చేశారు.





# క్యాచ్ పట్టాడు..కోటీశ్వరుడయ్యాడు!

**◆ అదృష్టం చేతుల్లోకి రావడమంటే ఇది కదా..**



మ్యాచ్ చూసేందుకు స్టేడియాలు వెళ్లడమే ఎంతో మంది కల.. మరి స్టేడియాని కి వెళ్లి రూ.కోట్లు సంపాదించే అదృష్టం వరిస్తే! అక్షరాలా అదే జరిగింది. మ్యాచ్ చూడటానికి వెళ్లి.. బ్యాటర్ కొట్టిన సిక్సర్ బంతిని పట్టుకుని కోటీశ్వరుడ య్యాడు ఓ కుర్రాడు. క్రికెట్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన క్యాచ్‌లలో ఒకటిగా నిలిచిన ఈ ఘటన.. సౌతాఫ్రికా టీ20 లీగ్ 2025 తొలి మ్యాచులో జరిగింది. ఇప్పుడు ఇదే సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

డర్బన్ సూపర్ జెయింట్స్, ఎంఐ కేప్ టౌన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్(ఎస్ఏ టీ20 2025) రికార్డులకు వేదికైంది. మొదట బ్యాటింగ్ చేసిన డర్బన్ జట్టు 232/5 భారీ స్కోరు సాధించింది. ఇది ఎస్ఏ టీ20 చరిత్రలోనే అత్యధిక స్కోరు. కివీస్ ద్వయం కాన్వే (64), కేన్ విలియమ్సన్ (40) శుభారంభాన్ని అందించారు. మార్క్రమ్, ఇవాన్ జోన్స్ చివర్లో మెరుపులు మెరిపించారు. అనంతరం 233 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఎంఐ కేప్ టౌన్ కూడా గట్టిగానే పోరాడింది. ర్యాన్ రికెల్టన్ 113 పరుగులతో వీరోచిత సెంచరీ చేసినప్పటికీ, ఆ జట్టు 15 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. రెండు జట్లు కలిపి ఈ మ్యాచ్‌లో ఏకంగా 449 పరుగులు సాధించాయి.

**13వ ఓవర్‌లో ఆ సిక్సర్..**

ఈ పరుగుల ప్రవాహంలో ర్యాన్ రికెల్టన్ కొట్టిన ఒక భారీ సిక్సర్ ఒక అభిమానిని కోటీశ్వరుడిని చేసింది. ఇన్నింగ్స్ 13వ ఓవర్లో రికెల్టన్ బంతిని స్టాండ్స్‌లోకి బాదగా.. అక్కడ కూర్చున్న ఒక యువకుడు అద్భుతంగా ఒంటి చేత్తో క్యాచ్ పట్టాడు. ఎస్ఏ 20 లీగ్‌లో అమల్లో ఉన్న క్లీన్ క్యాచ్ ఇనిషియేటివ్ ప్రకారం.. ఒక చేత్తో క్లీన్‌గా క్యాచ్ పట్టే అభిమానులకు భారీ బహుమతి లభిస్తుంది. దీని కింద ఆ అభిమాని 2 మిలియన్ రాండ్స్ (సుమారు రూ.1.08 కోట్లు) గెలుచుకున్నాడు. స్టేడియం అంతా ఒక్కసారిగా ఆ అభిమానిని చూసి కేరింతలు కొట్టింది.

# ఫైనల్లో చరిష్మా విజయం

**- అద్భుత ప్రదర్శనతో స్వర్ణం**
**- జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్**

విజయవాడ సిటీ: తెలుగమ్మాయి సూర్య చరిష్మా జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో తన దూకుడు కొనసాగిస్తోంది. క్వార్టర్స్‌లో టాప్‌సీడ్ ఉన్నతి హుడాకు షాకిచ్చి సంచలనం సృష్టించిన చరిష్మా.. అదే జోరులో సెమీఫైనల్‌ను కూడా విజయవంతంగా దాటేసింది. శనివారం ఇక్కడ జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో చరిష్మా 21-18, 18-21, 21-9తో ప్రపంచ 45వ ర్యాంకర్ రక్షితశ్రీని ఓడించింది. ఆదివారం జరిగే ఫైనల్లో తన్వి పత్రిపై విజయం సాధించింది. అంతకుముందు సెమీస్‌లో తన్వి 18-21, 21-12, 21-15తో శ్రుతిపై గెలిచింది. పురుషుల సింగిల్స్‌లో టాప్‌సీడ్ కిరణ్ జార్జ్, తెలుగు షట్లర్ తరుణ్ మన్నేపల్లిలకు చుక్కెదురైంది. సెమీఫైనల్స్‌లో రిత్విక్ సంజీవి 21-16, 17-21, 22-20తో కిరణ్ జార్జ్‌పై, భరత్ రాఘవ్ 21-17, 11-21, 21-11తో తరుణ్‌పై గెలుపొంది తుదిపోరులో ముఖాముఖికి సిద్ధమయ్యారు.



మిక్స్‌డ్ డబుల్స్‌లో టాప్‌సీడ్ జోడీ ఆషిత్ సూర్య/అమృత 8-21, 21-18, 21-18తో మూడోసీడ్ జంట దీప్/సోనాలిపై, రెండోసీడ్ ద్వయం సాత్విక్ రెడ్డి/రాధిక 21-13, 21-15తో నితిన్/కనిక జోడీపై నెగ్గి ఫైనల్ చేరారు. మహిళల డబుల్స్‌లో మాజీ చాంపియన్ శిఖా గౌతమ్/అశ్విని భట్, ప్రియా దేవి/శ్రుతి మిశ్రా ఫైనల్‌కు దూసుకొచ్చారు.

# పాక్ స్టార్ ప్లేయర్లకు దక్కని చోటు

**- టీ20 ప్రపంచకప్ సమీపిస్తోన్న వేళ..**
**- శ్రీలంకతో టీ20లకు జట్టు ప్రకటన**

టీ20 ప్రపంచ కప్ 2026 సమీపిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే టీమిండియా జట్టును ప్రకటించారు. అయితే ఈ మెగా టోర్నీ(టీ20 వరల్డ్ కప్ 2026)కి సన్నాహకంగా జనవరి 7 నుంచి శ్రీలంకతో పాకిస్తాన్ మూడు టీ20ల సిరీస్‌లో తలపడనుంది. ఈ మ్యాచుల కోసం పాక్ సీనియర్ సెలక్షన్ కమిటీ 15 మందితో కూడిన జట్టును తాజాగా ప్రకటించింది. ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్‌బాష్ లీగ్‌లో ఆడుతున్న స్టార్ ప్లేయర్లు బాబర్ ఆజామ్, షాహీన్ అఫ్రిది, హారిస్ రవూఫ్, మహ్మద్ రిజ్వాన్‌లను లంకతో సిరీస్‌కు ఎంపిక చేయలేదు. అన్‌క్యాప్డ్ వికెట్ కీపర్ ఖవాజా నఫేను తొలిసారి జాతీయ జట్టులోకి తీసుకున్నారు. నఫే ఇటీవల పాకిస్తాన్ షహీన్స్ జట్టులో భాగమయ్యాడు. ఇప్పటి వరకు 32 టీ20లు ఆడి 132.81 స్ట్రైక్ రేట్‌తో 688 పరుగులు చేశాడు. ఆల్‌రౌండర్ షాదాబ్ ఖాన్ తిరిగి టీ20లో జట్టులో చోటు సంపాదించుకున్నాడు. సల్మాన్ అఘా కెప్టెన్‌గా కొనసాగనున్నాడు. శ్రీలంక తో టీ20 సిరీస్ ఆడే జట్టు ప్రదర్శన ఆధారంగా ప్రపంచ



కప్‌నకు పాకిస్తాన్ టీమ్‌ను ఖరారు చేసుకునేందుకు అవకాశం దొరుకుతుంది. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్‌లో గ్రూప్ బీలో భారత్, పాక్, నమీబియా, నెదర్లాండ్స్, యూఎస్ఏ ఉన్నాయి. పాకిస్థాన్ మ్యాచ్‌లు కొలంబోలో జరుగుతాయి.

**శ్రీలంకతో సిరీస్‌కు పాక్ జట్టు:**

సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్దుల్ సమద్, అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫకార్ జమాన్, ఖవాజా నఫే, మహ్మద్ నవాజ్, మహ్మద్ సల్మాన్ మీర్జా, మహ్మద్ వసీం జూనియర్, నసీమ్ షా, సాహిబ్‌జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్, ఉస్మాన్ తరీక్.



# నాలో కొత్త మార్పు చూస్తున్నా

బాలీవుడ్ బ్యూటీ కియారా అడ్వాణీ ఈ ఏడాది 'వార్-2', 'గేమ్‌ఛేంజర్' సినిమాలతో తెరపై అలరించింది. అయితే, ప్రస్తుతం తల్లిగా మాతృత్వపు దశను ఆస్వాదిస్తూనే.. మరోవైపు రాబోయే ప్రాజెక్టుల కోసం రెడీ అవుతుంది ఈ బ్యూటీ. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కియారా.. తన మాతృత్వపు ప్రయాణం గురించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు తెలిపింది. కియారా మాట్లాడుతూ.. 'తల్లి అయ్యాక నా శరీరాన్ని, అందాన్ని చూసే విధానం పూర్తిగా మారిపోయింది. ఇటీవలే విడుదలైన 'వార్-2'లోని బికినీ షాట్ కోసం చాలా కష్టపడ్డాను. కానీ డెలివరీ అయ్యాక నా శరీరంలో ఏదో తేడా కనిపించింది' అని కియారా తెలిపింది. కియారా ఇంకా మాట్లాడుతూ.. 'తల్లిని కాకముందే నేను ఉన్నట్లు మళ్లీ ఉండగలనా అనుకున్నా. కానీ ఇక్కడ అందమైన ముఖం, శరీరం ఉండడం ముఖ్యం కాదు. 'నువ్వు ఒక మనిషిని సృష్టించావు' అని నా శరీరాన్ని చూసి నాకు చాలా గర్వంగా ఉంది. ఇప్పుడు నేను చూడ్డానికి ఎలా ఉన్నా.. నన్ను నేను గౌరవించుకుంటాను. నాకు మాతృత్వం నేర్పిన పాఠాలు ఇవి' అంటూ కియారా అడ్వాణీ తెలిపింది. అలాగే కియారా అడ్వాణీ ప్రస్తుతం సినిమాలపై ఫుల్ ఫోకస్ పెట్టింది.

# రజనీతో.. లవ్‌స్టోరీ!



'గురు', 'ఆకాశం నీ హద్దురా' సినిమాలతో ప్రేక్షకులకు మెప్పించిన దర్శకురాలు సుధా కొంగర. ఆమె దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'పరాశక్తి'. ప్రస్తుతం ఈ మూవీ ప్రమోషన్‌లో బిజీగా ఉన్నారు. ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. రజనీకాంత్‌తో ప్రేమకథా చిత్రాన్ని తెరకెక్కించాలన్నది తన డ్రీమ్ అన్నారు. "నాకు లవ్ స్టోరీలంటే చాలా ఇష్టం. పూర్తిస్థాయి ప్రేమకథను తెరకెక్కించాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. అది రజనీకాంత్ సర్ చేస్తే బాగుంటుంది. ఇప్పటికే నా వద్ద కథ ఉంది. దాన్ని డెవలప్ చేయాలి. నేను అలసిపోయా. అందుకే త్వరగానే రిటైర్ కావాలనుకుంటున్నా" అని పేర్కొన్నారు. పొలిటికల్ పీరియాడికల్ డ్రామాగా రూపొందిన 'పరాశక్తి'లో శివ కార్తికేయన్ హీరో, శ్రీలీల హీరోయిన్. రవి మోహన్, అథర్వ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా 2026 జనవరి 10న విడుదల కానుంది.

# ఫిల్మ్‌ఛాంబర్ అధ్యక్షుడిగా సురేష్‌బాబు



తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికల్లో నిర్మాత సురష్‌బాబు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రోగ్రెసివ్ ప్యానెల్ మద్దతుతో ఆయన విజయం సాధించారు. ఆదివారం జరిగిన ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికల్లో మన ప్యానల్ పేరిట చిన్న నిర్మాతలు, ప్రోగ్రెసివ్ ప్యానల్ పేరుతో పెద్ద నిర్మాతలు పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ ప్యానెల్ తన బలాన్ని నిరూపించుకుంది. మొత్తం 48మంది కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ ప్యానెల్‌నుంచి 31, మన ప్యానెల్‌నుంచి 17మంది గెలుపొందారు. కార్యదర్శిగా అశోక్ కుమార్, ఉపాధ్యక్షుడిగా నాగవంశీ, కోశాధికారిగా ముత్యాల రామదాసులు గెలుపొందారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో మొత్తం 3,355మంది సభ్యులున్నారు. చాంబర్ అధ్యక్ష, కార్యదర్శులతోపాటు 12మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా వ్యవహరించనున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచిన నూతన కార్యవర్గం 2027 వరకూ కొనసాగనుంది.

# అందుకే.. రిజెక్ట్ చేశా



కొందరు నటులు ఒక్క సినిమాతో ఎంత సంపాదిస్తారో.. వాణిజ్య ప్రకటనతోనూ అదే స్థాయిలో పారితోషికం అందుకుంటారు. ఈ విషయంలో కొంతమంది జాగ్రత్తలు తీసుకుంటారు. హానికారక ప్రొడక్టును ప్రచారం చేసే అవకాశం వస్తే నిర్మొహమాటంగా తిరస్కరిస్తుంటారు. తానూ అదే పని చేశానన్నారు బాలీవుడ్ ప్రముఖ నటుడు సునీల్ శెట్టి. పొగాకు ఉత్పత్తులకు సంబంధించి తనవద్దకు వచ్చిన ఓ ప్రకటనను రిజెక్ట్ చేశానని ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ యాడ్ కోసం రూ.40 కోట్లు ఆఫర్ చేశారన్నారు. తన పిల్లలు అహాన్, అతియాకు ఆదర్శంగా ఉండాలన్న ఉద్దేశంతోనే ఆ యాడ్‌ను వద్దన్నానని పేర్కొన్నారు. ఒకవేళ అలాంటి వాటిలో నటిస్తే.. తన పిల్లలకు చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. నటనకు కొన్నాళ్లు విరామం ఇవ్వడంపై స్పందిస్తూ.. "2014లో నాన్న అనారోగ్యానికి గురయ్యారు. అప్పటినుంచి ఆయన్ను చూసుకుంటూ ఉండేవాడిని. మనసు బాగోకపోవడంతో కొన్నాళ్లు నటించలేదు. 2017లో నాన్న చనిపోయారు. అదే సమయంలో ఓ రియాలిటీ షోకు హోస్ట్‌గా చేసే అవకాశం వచ్చింది. దానితోపాటు దక్షిణాది చిత్రాల్లో నటించా. గ్యాప్ ఉండడంతో సెట్స్‌లో అంతా కొత్తగా అనిపించేది. అసౌకర్యంగా ఫీలయ్యేవాడిని" అని పేర్కొన్నారు. సునీల్‌శెట్టి తెలుగులోనూ నటించిన సంగతి తెలిసిందే. మంచు విష్ణు 'మోసగాళ్లు', వరుణ్ తేజ్ 'గని'లో కీలక పాత్రలు పోషించారు.

# రోషన్‌కు పెద్ద ప్రాజెక్టే పడింది!



రోషన్ హీరోగా స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వచ్చిన 'ఛాంపియన్' ఆడియన్స్‌కి కనెక్టైంది. సినిమాలో రోషన్ నటనతోపాటు తన లుక్స్‌తో మంచి పేరు తెచ్చుకున్నాడు. అయితే, తాజాగా రోషన్‌కు మరో భారీ ఆఫర్ తగిలినట్టు టాక్. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో రోషన్ ఓ సినిమా చేయబోతున్నాడు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ.. దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో రోషన్ హీరోగా సినిమా చేయబోతున్నట్టు తెలిపారు. నిర్మాత నాగవంశీ ఈ సినిమా గురించి ఇంకా మాట్లాడుతూ.. 'రోషన్ కోసం శైలేష్ కొలను ఫుల్ ఎంటర్‌టైనర్ స్క్రిప్ట్ రాసినట్టు చెప్పారు. శైలేష్, న్యాచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'హిట్ 3' బాగానే ఆడింది. అయితే, ఆ సినిమా ఫుల్ యాక్షన్ మోడ్‌లో సాగింది. మరి ఇప్పుడు శైలేష్, రోషన్‌తో ఎలాంటి కామెడీ సినిమా చేస్తాడో చూడాలి. మొత్తానికి, 'ఛాంపియన్' సినిమాతో రోషన్ కెరీర్ కొత్త దశలోకి అడుగుపెట్టినట్టే కనిపిస్తోంది.

# వస్తోంది.. 'ఓ అందాల రాక్షసి'



మల్టీ టాలెంటెడ్ ఆర్టిస్ట్ షెరాజ్ మెహదీ హీరోగా, దర్శకుడిగా, సంగీత దర్శకుడిగా తెరకెక్కిన తాజా చిత్రం 'ఓ అందాల రాక్షసి'. విహాన్షి హెగ్డే, కృతి వర్మ హీరోయిన్లుగా నటించిన చిత్రాన్ని స్కై ఈజ్ ది లిమిట్ బ్యానర్‌పై సురీందర్ కౌర్ నిర్మించారు. తాజాగా నిర్వహించిన ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మూవీ విశేషాలను పంచుకున్న చిత్ర బృందం, జనవరి 2న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ చేయనున్నట్టు ప్రకటించింది. ప్రస్తుత తరం అమ్మాయిలు ఎలా ఉండాలి? వారిని మోసం చేస్తే ఆ అందం రాక్షసిగా ఎలా మారుతుందనే ఆసక్తికరమైన పాయింట్‌తో సినిమాను రూపొందించారు. సుమన్, తమ్మారెడ్డి భరద్వాజ్ వంటి సీనియర్ నటులు కీలక పాత్రల్లో నటించిన చిత్రంలో అద్భుతమైన ట్విస్ట్‌లు ఉంటాయని షెరాజ్ మెహదీ తెలిపారు. సినిమా ఆద్యంతం వినోదాత్మకంగా ఉండటమే కాకుండా, ప్రేక్షకులకు మంచి సందేశాన్ని ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి కథ, మాటలు అందించిన భాష్యశ్రీ మాట్లాడుతూ.. థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ప్రేక్షకులు ఒక మంచి ఫీల్‌తో వస్తారని పేర్కొన్నారు. హీరోయిన్లు కృతి వర్మ, విహాన్షి హెగ్డే తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారని, ఈ చిత్రం మహిళా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుందని చిత్రయూనిట్ ఆశాభావం వ్యక్తం చేసింది.

# అందుకే.. సినిమా వదిలేస్తున్నా



రాజకీయాల్లో బిజీగా ఉన్న కోలీవుడ్ నటుడు విజయ్ సినిమాలకు దూరం కాబోతున్నారంటూ కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం నటిస్తున్న 'జన నాయగన్' ఆయన ఆఖరి చిత్రమని చర్చ సాగిన సంగతి తెలిసిందే. ఇదే తన చివరి సినిమా అని స్వయంగా విజయ్ ప్రకటించారు. కౌలాలంపూర్‌లో నిర్వహించిన మూవీ ఆడియో లాంచ్ వేడుకలో అభిమానుల సమక్షంలో రిటైర్మెంట్ ప్రకటించారు. "నా కోసం ఎంతోమంది అభిమానులు, ప్రేక్షకులు థియేటర్లకు వెళ్లి సినిమాలు చూసేవారు. ఇంతకాలం నన్ను సపోర్ట్ చేసిన వారి కోసం మరో 30 ఏళ్లు నేను నిలబడతా. ఈ అభిమానులకు సేవ చేయడం కోసమే నేను సినిమాలకు స్వస్తి పలుకుతున్నా" అని పేర్కొన్నారు.

తన సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ విజయ్ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. "తొలినుంచీ నేనెన్నో విమర్శలు ఎదుర్కొన్నా. అభిమానులు మాత్రం నన్ను ప్రోత్సహించేవారు. 33 ఏళ్లుగా నాకు సపోర్ట్ చేస్తూనే ఉన్నారు. ఒక చిన్న ఇల్లు అయినా నిర్మించుకోవాలన్న ఆశతో ఇండస్ట్రీలోకి వచ్చా. కానీ, మీరు (అభిమానులు) రాజ భవనం ఇచ్చారు. ఇంతగా నన్ను ఆదరించిన వారికి ఇప్పుడు నేను సపోర్ట్‌గా ఉండాలనుకుంటున్నా" అని అన్నారు. 'జన నాయగన్' మూవీ టీంను ఈ సందర్భంగా విజయ్ కొనియాడారు. "సంగీత దర్శకుడు అనిరుధ్ ఎప్పుడు కావాలంటే అప్పుడు సాంగ్స్, బీజీఎం (నేపథ్య సంగీతం) ఇస్తుంటారు. అందుకే ఆయన్ను 'మ్యూజికల్ డిపార్ట్‌మెంటల్ స్టోర్' అని పిలుస్తుంటా. హెచ్ వినోద్ సామాజిక బాధ్యత కలిగిన దర్శకుడు. గతంలోనే మేం కలిసి వర్క్ చేయాల్సి ఉన్నా సాధ్యపడలేదు. ఈ చిత్రంతో మా కాంబినేషన్ సెట్ అయింది. ఈ సినిమాలో మమితా బైజు పాత్ర అందరికీ గుర్తుండిపోతుంది. సాధారణంగా హీరో-హీరోయిన్ కాంబినేషన్‌కు క్రేజ్ ఉంటుంది. నా విషయంలో మాత్రం హీరోయిన్ స్థానంలో ప్రకాశ్ రాజ్ ఉంటారు (నవ్వుతూ). 'ఘిల్లి' (2004) నుంచి మా ప్రయాణం కొనసాగుతోంది" అని పేర్కొన్నారు.

**ఒక్క శత్రువైనా ఉండాలి..**

"జీవితంలో విజయం సాధించాలనుకుంటే నీకెప్పుడూ మంచి స్నేహితులే ఉండాల్సిన అవసరం లేదు. ఒక బలమైన శత్రువు ఉండాలి. నీ శత్రువు ఎంత బలంగా ఉంటే నువ్వు అంత స్ట్రాంగ్‌గా ఉంటావ్. నువ్వు చేసేది చిన్న సాయమైనా భవిష్యత్తులో అది ఉపయోగపడుతుంది. ఎవరినీ ఇబ్బంది పెట్టొద్దు.. బాధ పెట్టొద్దు" అని అభిమానులకు సూచించారు. 'జన నాయగన్' సినిమా 2026 జనవరి 9న విడుదల కానుంది.